# నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక



## విలేకరులు కావలెను

తెలంగాణ & ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్):
& చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు
- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు
- RC ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు

-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా WHATS APP నంబర్:- 9705770909 సంప్రదించండి.



సంచిక : 94 | సంపుటి : 3 | తెలంగాణ ఆంధ్రప్రదేశ్ | మంగళవారం | 1-7 -2025 | వెల : .రూ. 5.00







## పాశమైలారం కెమికల్ ఫ్యాక్టరీలో
# భారీ పేలుడు

### 12 మంది మృతి, 26 మందికి గాయాలు..?

- శిథిలాల కింద ఇంకా 15 మంది కార్మికులు
- వెంటనే సహాయక చర్యలకు దిగిన అధికారులు
- మంటలు చెలరేగి 12 మంది దుర్మరణం
- ఐదుగురు కార్మికులు మంటల్లో సజీవదహనం
- వివిధ ఆస్పత్రుల్లో క్షతగాత్రులకు చికిత్స

సంగారెడ్డి

సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు సమీపంలోని పాశమైలారం పారిశ్రామిక వాడలో ఉన్న సీగాచి కెమికల్స్ పరిశ్రమలో సోమవారం ఉదయం ఘోర ప్రమాదం సంభవించింది. రియాక్టర్ ఒక్కసారిగా పేలిపోవడంతో భారీ పేలుడు సంభవించడంతో పరిశ్రమ తునాతునకలైపోయింది. ఈ ఘటనలో ఇప్పటివరకు 12 మంది ప్రాణాలు కోల్పోయినట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. ఉదయం 9


-మిగతా 2 లో




### పాశమైలారం ఘటనపై సీఎం రేవంత్ దిగ్భ్రాంతి


#### క్షతగాత్రులకు మెరుగైన వైద్యానికి ఆదేశం



హైదరాబాద్

సంగారెడ్డి జిల్లా పాశమైలారం పారిశ్రామికవాడలో పేలుడు ఘటనపై సీఎం రేవంత్‌రెడ్డి తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ప్రమాదంలో చిక్కుకున్న కార్మికులను కాపాడేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలన్నారు. సంగారెడ్డి జిల్లా పాశమైలారం


-మిగతా 2 లో

## షరతులకు రెండు దేశాలు ఓకే..

- జులై 8 నాటికి భారత్-అమెరికా మధ్య వాణిజ్య ఒప్పందం ప్రకటన..!

న్యూఢిల్లీ,-జూన్ 30(నీలగిరి ఎక్స్‌ప్రెస్)

ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న భారత్-అమెరికా మధ్యంతర వాణిజ్య ఒప్పందాన్ని జులై 8 నాటికి ప్రకటించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఒప్పందానికి సంబంధించిన అన్ని నిబంధనలను ఇరుపక్షాలూ అంగీకరించినట్లు ప్రభుత్వ వర్గాల సమాచారం. రెండోసారి అమెరికా అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన డొనాల్డ్ ట్రంప్ అన్ని దేశాలపై అదనపు సుంకాలు ప్రకటించిన విషయం


-మిగతా 2 లో


## బీజేపీకి ఎమ్మెల్యే రాజాసింగ్
# రాజీనామా

- కిషన్ రెడ్డిని కలిసి రాజీనామా లేఖ అందచేత
- నామినేషన్ వేయకుండా అడ్డుకున్నారు
- పార్టీ ఎదగడం ఇష్టంలేని వాళ్లే బీజేపీలో ఎక్కువ
- అందుకే పార్టీకి రాజీనామా చేస్తున్నా
- మీకో దండం...మీ పార్టీకో దండం అంటూ వ్యాఖ్యలు

హైదరాబాద్, జూన్ 30(నీలగిరి ఎక్స్‌ప్రెస్)

పార్టీపై గతకొంతకాలంగా బహిరంగ విమర్శలు చేస్తూ..పార్టీ విధానాలను తప్పుపడుతూ వచ్చిన ఎమ్మెల్యే రాజాసింగ్ మరో సంచలన నిర్ణయం తీసుకున్నారు. తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్ష పదవికి నామినేషన్ల ప్రక్రియ జరుగుతున్న వేళ ఆ పార్టీలో ఈ కీలక పరిణామం చోటు చేసుకుంది. బీజేపీకి గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ రాజీనామా చేశారు. రాజీనామా లేఖను రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు, కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డికి సోమవారం హైదరాబాద్‌లో అందజేశారు. అనంతరం పార్టీ కార్యాలయంలో వద్ద విలేకర్లతో ఎమ్మెల్యే రాజా సింగ్ మాట్లాడుతూ.. రాష్ట్ర అధ్యక్ష పదవికి నామినేషన్ వేసేందుకు వెళ్లితే.. తనను






## అమిత్ షా వ్యాఖ్యలు దురదృష్టకరం

- నక్సల్స్‌లో చర్చలు జరపాలంటే ప్రోత్సహించినట్లా
- అమిత్ షా వ్యాఖ్యలపై మండిపడ్డ పిసిసి చీఫ్ మహేష్

హైదరాబాద్,జూన్ 30(నీలగిరి ఎక్స్‌ప్రెస్)

కాంగ్రెస్ పార్టీ గురించి కేంద్ర మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలను తెలంగాణ పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తీవ్రంగా ఖండించారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ నక్సల్స్‌ను ప్రోత్సహిస్తుందని కేంద్ర మంత్రి చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. ఆపరేషన్ కగార్ విషయంలో నక్సల్స్‌తో చర్చలు జరపాలని కోరడం తప్పా అని ప్రశ్నించారు. దేశంపై దాడి చేసిన టెర్రరిస్టుల విషయంలో బీజేపీ ఎలాంటి ధోరణి వ్యవహరించిందో


-మిగతా 2 లో


## రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడిగా మాజీ ఎమ్మెల్సీ రామచందర్‌రావు..

### ఖరారు చేసిన అధిష్ఠానం!


హైదరాబాద్

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా కిషన్ రెడ్డి వారసుడు ఎవరనే దానిపై సస్పెన్స్ వీడింది. తదుపరి అధ్యక్షుడిపై పార్టీ అధిష్ఠానం స్పష్టతనిచ్చింది. మాజీ ఎమ్మెల్సీ రామచందర్‌రావు పేరును ఖరారు చేసింది. అధ్యక్ష పదవి కోసం జరుగుతున్న ఎన్నికల్లో నామినేషన్ వేయాలని పార్టీ హైకమాండ్ ఆయనను ఆదేశించింది. దీంతో సోమవారం మధ్యాహ్నం 2 గంటలకు నామినేషన్ దాఖలు చేయనున్నారు. రాష్ట్ర అధ్యక్ష పదవికి ఎంపీ ఈటల రాజేందర్ పేరు ప్రకటించడం లాంఛనమేనన్న ప్రచారం జరిగింది. అయితే రామచందర్‌రావు వైపే


-మిగతా 2 లో

Your SB A/c
*[redacted] Credited
for Rs:2016.00 on
23-05-2025 11:31:12
by Transfer Avl Bal
Rs:145725.00 -Union
Bank of India



Your SB A/c *[redacted] Credited for
Rs:2016.00 on 27-06-2025 11:46:
by Transfer Avl Bal Rs:147741.00
-Union Bank of India

Business Chat · 11:47

This conversation has Business Chat mes
from the official accou



# ఆత్మలకు ఆసరా పెన్షన్

### - పక్కదారి పడుతున్న పింఛన్లు




- చనిపోయిన వారికి కూడా పెన్షన్
- ఐదేళ్లుగా దాదాపు లక్షన్నర మందికి నెలనెలా జమ
- అధికారుల నిర్లక్ష్యం, సమన్వయ లోపంతో ఖజానాకు గండి
- ఐదేళ్లుగా మృతుల అకౌంట్లలో పడుతున్నరూ.1000 కోట్లు?
- ఏటీఎం ఉంటే విత్ డ్రా.. నామినీ అయితే బ్యాంకు నుంచి డ్రా
- డెత్ సర్టిఫికెట్ చెక్ చేయలేనంత అశ్రద్ధలో అధికార యంత్రాంగం
- ఇప్పటికే సోషల్ ఆడిటింగ్కు ఆదేశించిన కాంగ్రెస్ ప్రభుత్వం
- అధికారుల అలసత్వంపై నీలగిరి ఎక్స్ ప్రెస్ ప్రత్యేక కథనం ?

అలేటి నవీన్ ( సబ్ ఎడిటర్ )


2 లో




## షరతులకు రెండు దేశాలూ ఓకే..

(మొదటి తరువాయి)

తెలిసిందే. ఈ అదనపు సుంకాలకు గడువు జులై 8 వరకూ నిర్ణయించారు. అంతలోపు ఆయా దేశాలు మధ్యంతర వాణిజ్య ఒప్పందం కుదుర్చుకోవాల్సి ఉంటుంది. లేదంటే, జులై 9 నుంచి అదనపు సుంకాలు వడ్డిస్తారు.దీంతో అమెరికాతో ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం చేసుకోవాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. అయితే, అదనపు సుంకాల నుంచి మినహాయింపు ఇవ్వాలని భారత్ గత కొంతకాలంగా అగ్రరాజ్యాన్ని కోరుతోంది. అదే సమయంలో కొన్నింటిపై సుంకాల భారాన్ని తగ్గించాలని అమెరికా కూడా భారత్‌కు విజ్ఞప్తి చేస్తోంది. ఈ క్రమంలో ఇటీవలే కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ అమెరికా వాణిజ్య మంత్రి హెూవార్డ్ లుట్నిక్‌తో సమావేశమయ్యారు. రెండు దేశాలు పరస్పరం లాభదాయకమైన వాణిజ్య ఒప్పందాన్ని కుదుర్చుకునే దిశగా చర్చలు జరిపారు. ఇరు దేశాల మధ్య ప్రతిపాదిత ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందంపై చర్చలు జరిపారు. ఈ చర్చలు తాజాగా ఓ కొలిక్కి వచ్చినట్లు తెలిసింది. మరోవైపు ఇప్పటికే చైనాతో అమెరికా వాణిజ్య ఒప్పందం కుదుర్చుకున్న విషయం తెలిసిందే. చైనాతో వాణిజ్య ఒప్పందం కుదిరిందని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇటీవలే ప్రకటించారు. దీనిని చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్, తాను ఆమోదించవలసి ఉందని ట్రూత్ సోషల్ పోస్ట్‌లో తెలిపారు. ఇరు దేశాల ప్రతినిధులు లండన్‌లో రెండు రోజులపాటు జరిపిన చర్చలు ముగిసిన అనంతరం ఆయన ఈ పోస్ట్ చేశారు. ఫుల్ మేగ్నెట్స్, అవసరమైన రేర్ ఎర్త్ మినరల్స్‌ను చైనా ఎగుమతి చేస్తుందని చెప్పారు. చైనా విద్యార్థులు అమెరికాలోని విశ్వవిద్యాలయాలు, కళాశాలల్లో చదువుకోవచ్చునని, అది తనకు సంతోషకరమని తెలిపారు. కాగా, భారత ఉత్పత్తులపై అమెరికా ఇప్పటికే 10 శాతం టారిఫ్ విధిస్తున్న విషయం తెలిసిందే. అయితే, అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన తర్వాత ట్రంప్ భారత్ సహా పలు దేశాలపై అదనపు సుంకాలను ప్రకటించారు. ఏప్రిల్ 2న మన దేశంపై ట్రంప్ 26 శాతం అదనపు సుంకాన్ని విధిస్తున్నట్లు ప్రకటించారు. అయితే, అదనపు సుంకాలను జులై 9 వరకూ నిలిపివేస్తున్నట్లు ట్రంప్ యంత్రాంగం గతంలోనే ప్రకటించింది. ఈ అదనపు 26 శాతం సుంకం నుంచి పూర్తిగా మినహాయింపు ఇవ్వాలని భారత్ కోరుతోంది.

## బీజేపీకి ఎమ్మెల్యే రాజాసింగ్ రాజీనామా

(మొదటి తరువాయి)

అడ్డుకున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆ క్రమంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఎమ్మెల్యే రాజా సింగ్ వివరించారు. కిషన్ రెడ్డికి లిఖిత పూర్వకంగానే లేఖ రాసినట్లు తెలిపారు. పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు కిషన్ రెడ్డికి చెప్పి.. లేఖ రాశానన్నారు. ఎమ్మెల్యేగా డిస్ క్వాలీఫై చేసేలా అసెంబ్లీ స్పీకర్‌కు లేఖ పంపమని ఆయనతో పేర్కొన్నట్లు చెప్పారు. 2014 నుంచి ఎన్నో ఇబ్బందులు పడ్డానన్నారు. తాను టెర్రరిస్టుల హిట్ లిస్ట్‌లో ఉన్నానని గుర్తు చేశారు. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రాకూడదని పార్టీలోని కొందరు పెద్ద నాయకులు కోరుకుంటున్నారని వివరించారు. అందుకు ఇక తాను బీజేపీలో కొనసాగలేనని ఆయన స్పష్టం చేశారు. తనకు మద్దతు ఇస్తే.. పార్టీ నుంచి సస్పెండ్ చేస్తామంటూ తన అనుచరులను కొందరు బెదిరించారని ఆరోపించారు. బీజేపీ అధ్యక్ష పదవికి పోటీ చేసేందుకు తాను ముహూర్తం సైతం చూసుకున్నానని తెలిపారు. ఈ క్రమంలో రాజీనామా చేస్తూ..మీకో దండం.. మీ పార్టీకో దండమని బీజేపీ అగ్రనాయకత్వాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే రాజా సింగ్ కీలక వ్యాఖ్యలు చేశారు. మరో వైపు తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడిగా రామచందర్ రావు పేరును పార్టీ అగ్రనాయకత్వం ఖరారు చేసింది. ఇప్పటికే ఆయన నామినేషన్ దాఖలు చేశారు. రామచందర్ రావు పేరును మంగళవారం ప్రకటించే అవకాశముంది. అదీకాక కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా ఆదివారం తెలంగాణలో పర్యటించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడిగా రామచందర్ రావు పేరును ఎంపిక చేసినట్లు రాష్ట్ర నేతలకు ఈ సందర్భంగా అమిత్ షా సూచించినట్లు తెలుస్తోంది. ఆయన పేరును అధికారికంగా పార్టీ ఎన్నికల కమిటీ మంగళవారం ప్రకటించనుంది. ఇక మరో నామినేషన్ దాఖలైతే ఎన్నికలు అనివార్యమయ్యే పరిస్థితి ఏర్పడేది. కానీ నామినేషన్ దాఖలు చేసేందుకు తన అనుచర గణంలో పార్టీ కార్యాలయానికి వెళ్లిన ఎమ్మెల్యే రాజాసింగ్‌ను లోపలికి అనుమతి ఇవ్వలేదు. దీంతో బీజేపీకి రాజాసింగ్ గుడ్ బై చెప్పారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవికి తనను నామినేషన్ వెయ్యనివ్వలేదని ఆరోపించారు. బీజేపీ అధ్యక్ష పదవికి నామినేషన్ వేయడానికి వస్తే.. తన మద్దతుదారులను కొందరు బెదిరించారని, జాతీయ కౌన్సిల్ సభ్యులు మద్దతు ఇవ్వకుండా బెదిరించారనర్నారు. పార్టీలో ఉంటారా? సస్పెండ్ చేయాలా? అని హెచ్చరించారని తెలిపారు. నామినేషన్ పత్రాలపై సంతకాలు చేయనివ్వలేదన్నారు. నా నామినేషన్ పత్రంపై సంతకం చేసేందుకు పది మంది సిద్ధంగా ఉన్నారని.. కానీ, మద్దతుదారులను నామినేషన్‌పత్రంపై సంతకాలు చేయనివ్వలేదని విమర్శించారు. నా విషయంలో లక్షలాది మంది కార్యకర్తలు బాధపడుతున్నారన్నారు. రామచందర్‌రావుకు అధ్యక్ష పదవి ఇవ్వడంపై కార్యకర్తల్లో అసంతృప్తి ఉందన్నారు. 2014 నుంచి అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నానన్నారు. బీజేపీ అధ్యక్ష పదవి ఎవరికి ఇవ్వాలో ముందే డిసైడ్ చేశారని, అన్నారు. ఆ పార్టీకి రాజీనామా చేసిన హిందుత్వం కోసం పోరాడుతూనే ఉంటానన్నారు. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రాకుండా ఉండేందుకు బీజేపీ నాయకులు అడ్డుపడుతున్నారని ఆరోపించారు. ఇంకోవైపు ఎమ్మెల్యే రాజాసింగ్‌తో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ సమావేశమయ్యారు. పార్టీకి రాజీనామా చేయడంపై మరోసారి ఆలోచించాలంటూ రాజాసింగ్‌కు బండి సంజయ్ సూచించారు. అయితే పార్టీకి రాజీనామా నిర్ణయం జరిగిపోయిందంటూ స్పష్టం చేశారు. దీనిపై పునరాలోచన లేదని కేంద్ర మంత్రి బండి సంజయ్‌కు కుండ బద్దలు కొట్టారు.

## పాశమైలారం ఘటనపై సీఎం రేవంత్ దిగ్భ్రాంతి

(మొదటి తరువాయి)

పారిశ్రామికవాడలో భారీ పేలుడు సంభవించిన వెంటనే వివరాలు ఆరా తీసారు. సిగాచీ రసాయన పరిశ్రమలో రియాక్టర్ పేలడంతో మంటలు ఎగిసిపడి పలువురు దుర్మరణం చెందారు. ఈ ప్రమాదంలో పదిమిది మంది కార్మికులు మృతి చెందారు. ఘటనాస్థలంలో ఐదుగురు.. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ముగ్గురు చనిపోయారు. పేలుడు ధాటికి కార్మికులు సుమారు 100 మీటర్ల దూరం ఎగిరిపడ్డారు. పేలుడు తీవ్రతకు ఉత్పత్తి విభాగం ఉన్న భవనం కూలిపోగా.. మరో భవనానికి బీటలు వచ్చాయి. దీంతో క్షతగాత్రులకు సత్వర వైద్యం అందించాలని సిఎం ఆదేశించారు.

# ఆత్మలకు ఆసరా పెన్షన్

హైదరాబాద్ జూన్ 30 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ )

రాష్ట్రంలో 57 ఏళ్లు దాటిన వయో వృద్ధులకు నెలనెలా ప్రభుత్వం పెన్షన్ ఇస్తున్నది. ఇలా ఎన్నో ఏళుల్గా జరుగుతున్నది. ప్రస్తుతం ఒక్కొక్కరికి రూ.2,016 అందుతున్నది. అయితే, గత ఐదేళ్లుగా అధికారుల నిర్లక్ష్యంతో చనిపోయిన వారికి కూడా డబ్బులు జమ అవుతున్నాయి. ఏటీఎం ఉన్న వారి కుటుంబసభ్యులు గుట్టుచప్పుడు కాకుండా డ్రా చేసుకుంటున్నారు. మరికొందరు నామినీల పేర్లు ఉంచడంతో బ్యాంకు సిబ్బంది ఇచ్చేస్తున్నారు. ఇంకొందరు నెలనెలా జమ అవుతున్న డబ్బును ఎలా విత్ డ్రా చేసుకోవాలని తెలిసిన వారిని అడుగుతున్నారు. ఇలా ఐదేళ్లలో అక్షరాలా రూ.1000 కోట్ల వరకు చనిపోయిన వారి ఖాతాల్లోకి పెన్షన్ రూపంలో చేరాయంటే ఆశ్చర్యంగా అనిపిస్తుంది. దాదాపు లక్షా 50 వేల మంది చనిపోయిన వారి ఖాతాల్లో నెలనెలా రూ.30 కోట్ల వరకు అధికారులు జమ చేస్తున్నారు.

**– ఏటా ఎంత అంటే?**

బతికున్న అర్హులైన వారిని ముప్పు తిప్పలు పెట్టే అధికారులు, నిజంగా చనిపోయన వారికి పెన్షన్ ఇస్తున్నారా అనే దానిపై నీలగిరి ఎక్స్ ప్రెస్ ఇన్వెస్టిగేషన్ చేసింది. దీంతో అధికారుల మొద్దు నిద్ర బయటపడింది. ఒక నెల, రెండు నెలలు సమన్వయ లోపం వల్ల జరిగిందంటే ఆ తర్వాత సరిచేసుకుంటారని భావించవచ్చు. కానీ 5 ఏళ్లుగా చనిపోయిన వారిని గుర్తించలేదు. ఈ సంఖ్య క్రమంగా పెరుగుతూ దాదాపు లక్షా 50వేలకు చేరుకున్నన్నట్టు సమాచారం. వారికి నెలనెలా పెన్షన్ ఇస్తుండడంతో రూ.1000 కోట్ల ప్రజా ధనం చనిపోయిన వారి బ్యాంకు ఖాతాల్లో మూలుగుతున్నాయి. ప్రతి నెలా వికలాంగులు, వితంతువులు, వృద్ధులు, భర్త వదిలేసిన ఒంటరి మహిళలకు, గీత, నేత కార్మికులు, బీడీ కార్మికులకు, హెచ్ఐవీ బాధితులకు బీఆర్ఎస్ ప్రభుత్వం ఆసరా పథకం పేరుతో పెన్షన్ ఇవ్వగా కాంగ్రెస్ ప్రభుత్వం చేయూత పథకం పేరుతో ఇస్తున్నది. సుమారు 42.7 లక్షల మంది పెన్షన్ పొందుతున్నారు. నెలనెలా రూ.9 వేల కోట్లు ఈ స్కీంపై ప్రభుత్వం వెచ్చిస్తున్నది. ప్రభుత్వం ఎంత మంచిగా ఆలోచించినా, క్షేత్రస్థాయిలో సరిగ్గా ఉంటేనే చక్కగా అమలవుతుంది. చేసే పని పట్ల అధికారులకు చిత్తశుద్ధి ఉంటేనే అంతా సవ్యంగా సాగుతుంది. గత 5 సంవత్సరాల నుంచి ఇప్పటి వరకు దాదాపు 1.50 లక్షలకు పైగా లబ్ధిదారులు మృతి చెందారు. ఇందులో ఎక్కువమంది వృద్ధులే ఉన్నారని అంచనా. ఒకవైపు లోటు బడ్జెట్తో ప్రభుత్వాన్ని నడిపేందుకు పెద్దలు అనేక ఆపసోపాలు పడుతుండగా, అధికారులు మాత్రం నిర్లక్ష్యంతో కోట్లాది రూపాయల ప్రజాధనాన్ని మృతుల ఖాతాల్లో వేస్తున్నారు.

**– ఏటీఎం ఉంటే డ్రా.. లేదంటే ఖాతాల్లోనే..**

పెన్షన్ పొందిన వారు మృతి చెందినప్పుడు వారి పేర్లు జాబితా నుంచి తీసివేయాలని ప్రతిపాదించాల్సిన అధికారులు ఆ పని చేయడం లేదు. ఒక గ్రామంలో ఎంతమంది చనిపోయారు. ఎంతమంది బతికి ఉన్నారో తెలుసుకోవడం లేదు. దీంతో మృతుల పేరు మీద ఏటీఎం ఉంటే వారి బంధువులు పెన్షన్ డబ్బులు దర్జాగా విత్ డ్రా చేసుకుంటున్నారు. ఏటీఎం లేని వారు కొందరు తప్పుడు ధృవీకరణ పత్రాలు సృష్టించి, మరికొందరు బ్యాంక్ అధికారులతో కుమ్మక్కై డబ్బులు తీసుకుంటున్నారు. ఇవి ఏమీ చేయలేని వారు డబ్బులు తీయకపోవడంతో మృతుల ఖాతాల్లో కోట్ల రూపాయల పెన్షన్ డబ్బులు మూలుగుతున్నాయి.

**– మృతుల పేరిట వృథా.. అర్హుల వ్యథ..**

మృతుల పేర్లు పెన్షన్ జాబితాలో భద్రంగా ఉంచిన అధికారులు. 2016లో ఆసరా పెన్షన్ తీసుకునే వారి సంఖ్య అన్ని విభాగాల వారు కలిసి 38.42 లక్షల మంది ఉండగా ప్రస్తుతం చేయూత పెన్షన్ తీసుకునే వారి సంఖ్య 42.7 లక్షలకు పెరిగింది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం వృద్ధులకు వయో పరిమితి 65 సంవత్సరాల నుంచి 57 సంవత్సరాలకు కుదించి దరఖాస్తులు మృతుల పేర్లు పెన్షన్ జాబితాలో భద్రంగా ఉంచిన అధికారులు. 2016లో ఆసరా పెన్షన్ తీసుకునే వారి సంఖ్య అన్ని విభాగాల వారు కలిసి 38.42 లక్షల మంది ఉండగా ప్రస్తుతం చేయూత పెన్షన్ తీసుకునే వారి సంఖ్య 42.7 లక్షలకు పెరిగింది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం వృద్ధులకు వయో పరిమితి 65 సంవత్సరాల నుంచి 57 సంవత్సరాలకు కుదించి దరఖాస్తులు తీసుకుని కొత్త పెన్షన్స్ మాత్రం మంజూరు చేయలేదు. ఇప్పుడు కొత్తగా పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకున్న వారు 20 లక్షల మంది వరకు ఉన్నారు. గత ఐదు సంవత్సరాలుగా కొత్త పెన్షన్లు మంజూరు లేకపోవడంతో దరఖాస్తు చేసుకున్న వారు కండ్లు కాయలు కాచేలా ఎదురు చూస్తున్నారు. ఒక వైపు మృతుల ఖాతాల్లో కోట్ల రూపాయలు వేసి డబ్బులు వృథా చేస్తున్నారు కానీ, కొత్తగా పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకొని ఇబ్బంది పడుతున్న పేదలకు న్యాయం జరగడం లేదు.

**– ఆరేళ్లుగా మృతురాలి ఖాతాలో పెన్షన్**

హనుమకొండ జిల్లాలోని ఓ మండలానికి చెందిన వృద్ధురాలు 6 సంవత్సరాల క్రితం మృతి చెందింది. ఇప్పటికీ ఆమె ఖాతాలో పెన్షన్ డబ్బులు జమ అవుతున్నాయి. ఇప్పటిదాకా రూ.1.47 లక్షలు జమ అయ్యాయి. ఈ విషయం ఇటీవలే తెలిసిన ఆమె కుటుంబ సభ్యులు షాకయ్యారు.

**– ఐదేళ్లుగా చనిపోయిన వృద్ధుడి ఖాతాలో పెన్షన్..**

వరంగల్ జిల్లాకు చెందిన ఓ వృద్ధుడు 5 సంవత్సరాల క్రితం మృతి చెందాడు. ఆయన మృతి డిక్లరేషన్ అధికారులు చేయకపోవడంతో ఇప్పటికీ ఆయన ఖాతాలో పెన్షన్ డబ్బులు పడుతూనే ఉన్నాయి.

**– రెండేళ్ల నుంచి పడుతూనే ఉన్నాయి**

హనుమకొండ జిల్లాలోని మరొక మండలంలో ఓ వృద్ధుడు రెండేళ్ల క్రితం అనారోగ్యంతో మృతి చెందాడు. అయినా కూడా అతని ఖాతాలో పెన్షన్ డబ్బులు జమ అవుతూనే ఉన్నాయి. ఇటీవలే ఆయన కొడుకు బ్యాంకు ఖాతా క్లోజ్ చేసేందుకు వెళ్లగా, అకౌంట్లో పెద్ద మొత్తంలో డబ్బులు చూసి షాకయ్యాడు. ఇన్ని డబ్బులు ఎక్కడివి అని బ్యాంక్ అధికారులను అడుగగా పెన్షన్ డబ్బులు ప్రతి నెలా జమ అవుతున్నాయని చెప్పారు. అకౌంట్ క్లోజ్ చేసేందుకు ఎంపీడీవో ధృవీకరణ పత్రం ఇవ్వడంతో మృతి చెందిన నాటికి డబ్బుకు మృతుని కుటుంబానికి ఇచ్చి మిగిలిన డబ్బులు ప్రభుత్వానికి జమ చేశారు.

**– విచారణ చేపట్టి వృథాను అరికట్టాలి**

ఇప్పటికైనా అధికారులు ఎవరెవరు చనిపోయారు, ఎంత మంది బతికి ఉన్నారో రాష్ట్ర వ్యాప్తంగా సమగ్ర విచారణ చేపట్టి పెన్షన్ డబ్బుల వృథాను అరికట్టాల్సిన అవసరం ఉన్నది. అర్హులైన వారికి కొత్త పెన్షన్ మంజూరు చేసి గత ఐదు సంవత్సరాలుగా దరఖాస్తు చేసి పడిగాపులు పడుతున్న వారి తిప్పలు తీర్చాలని ప్రజలు కోరుతున్నారు. మరోవైపు, కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో జరిగిన లావాదేవీలపై ఆడిటింగ్ చేయిస్తున్నది. లిస్టులో పెన్షన్లకు సంబంధించిన అంశం కూడా ఉన్నదని సమాచారం. ఈ నేపథ్యంలో చనిపోయిన వారికి పెన్షన్ జమచేస్తున్న విషయం తేలే ఛాన్స్ ఉంది. తర్వాత నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై చర్యలు ఉంటాయేమో చూద్దాం.

# పాశమైలారం కెమికల్ ఫ్యాక్టరీలో భారీ పేలుడు

(మొదటి తరువాయి)

గంటల సమయంలో సీగాచి కెమికల్స్‌లో పని సాగుతున్న సమయంలో రియాక్టర్ ఒక్కసారిగా పేలిపోవడంతో పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. పేలుడు ధాటికి కంపెనీ షెడ్డు పూర్తిగా కూలిపోయింది. మంటలు తక్కువ సమయంలోనే పరిశ్రమ మొత్తం వ్యాపించడంతో కార్మికులు బయటకు పరుగులు పెట్టారు. అయినప్పటికీ, పలువురు కార్మికులు మంటల్లో చిక్కుకుపోయారు. ఈ ప్రమాదంలో 12 మంది ప్రాణాలు కోల్పోయారు. వారిలో ఐదుగురు కార్మికులు మంటల్లో సజీవదహనమయ్యారు. మిగతా మృతుల మరణానికి తీవ్ర గాయాలు కారణమయ్యాయని తెలుస్తోంది. శిథిలాల కింద ఇంకా 15 మంది కార్మికులు చిక్కుకుపోయి ఉండొచ్చని అనుమానించడంవల్ల మృతుల సంఖ్య మరింత పెరిగే ప్రమాదం కనిపిస్తోంది. గాయపడ్డ 38 మందిలో 20 మందిని చందానగర్ ప్రభుత్వాస్పత్రికి, మరో 18 మందిని ఇస్నాపూర్‌లోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. ప్రమాద సమాచారం అందుకున్న వెంటనే 8 ఫైరింజన్లు ఘటనాస్థలికి చేరుకొని మంటలను అదుపులోకి తేవడానికి తీవ్రంగా శ్రమిస్తున్నాయి. శిథిలాల తొలగింపునకు భారీ క్రేన్‌లు, హైడ్రా మిషన్‌లను రంగంలోకి దించారు. అడ్మినిస్ట్రేషన్ బిల్డింగ్ పూర్తిగా కూలిపోవడంతో సహాయక బృందాలు శిథిలాల కింద చిక్కుకున్న వారిని వెలికితీసేందుకు ప్రాణాపాయంగా శ్రమిస్తున్నారు. ఇప్పటి వరకు ఆ భవనం నుంచి కేవలం ఆరుగురినే బయటకు తీయగలిగారు. కెమికల్ ఫ్యాక్టరీలో మంటలతో పాటు భారీగా విషవాయువులు విడుదలవడంతో పరిసర ప్రాంతాల్లో ఘాటైన వాసనలు వ్యాపించాయి. స్థానికులు ఉక్కిరిబిక్కిరవుతూ తమ ఇళ్లలోకి చెదురుమదురుగా చేరుకున్నారు. అప్రమత్తమైన అధికారులు సంఘటనా స్థలానికి ఎవరూ రావొద్దని హెచ్చరించారు. ఈ పేలుడు ఘటన రాష్ట్రాన్ని దిగ్భ్రాంతికి గురిచేసింది. పరిశ్రమలో భద్రతా ప్రమాణాలు పాటించారా లేదా అన్నదానిపై విచారణ కొనసాగుతోంది. శిథిలాల తొలగింపు తర్వాత అసలు ప్రమాద స్థాయి ఎంత పెద్దదో అర్థం కానుంది. పేలుడు తీవ్రతకు ఉత్పత్తి విభాగం ఉన్న భవనం కూలిపోగా.. మరో భవనానికి బీటలు వచ్చాయి. పరిశ్రమ లోపల మరికొందరు చిక్కుకున్నట్లు సమాచారం. కార్మికుల్లో పలువురు ఫోన్లు పనిచేయకపోవడంతో వారి కుటుంబసభ్యుల్లో ఆందోళన నెలకొంది. చికిత్స పొందుతున్న వారిలో మరికొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఘటనాస్థలాన్ని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, ఎస్పీ పరితోష్ పరిశీలించారు. సహాయక చర్యలపై అధికారులకు పలు సూచనలు చేశారు. పరిశ్రమ నుంచి ఘాటైన వాసనలు వెలువడుతున్నాయి. దీంతో పరిసర ప్రాంతాల ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. రియాక్టర్ పేలడంతో ఈ ప్రమాదం జరిగి పరిశ్రమలో మంటలు ఎగిసిపడ్డాయి. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం సృష్టించింది. ఈ ప్రమాదంతో స్థానికులు, కార్మికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. వారిని అక్కడి నుంచి దూరంగా పంపించివేసారు. పోలీసులకు సమాచారం తెలియడంతో సంఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. పోలీసులతో పాటు ఎన్డీఆర్ఎఫ్ బృందాలు సహాయక చర్యల్లో పాల్గొన్నారు. సంఘటన స్థలానికి పఠాన్‌చెరు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి, మల్టీజోన్ టు ఐజీ సత్యనారాయణ, ఎస్పీ పరితోష్ పంకజ్ చేరుకున్నారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.

## అమిత్ షా వ్యాఖ్యలు దురదృష్టకరం

(మొదటి తరువాయి)

అంతా చూశారన్నారు. 'ట్రంప్ ఆదేశిస్తే.. టెర్రరిస్ట్‌ల విషయంలో వెనకడుగు వేసిన మీరా మమ్మల్ని విమర్శలు చేసిది' అంటూ్ ్ర్ అయ్యారు. శాంతి భద్రతలు, దేశ రక్షణ విషయంలో కాంగ్రెస్ రాజీ పడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. పాకిస్తాన్‌తో యుద్ధం చేసి ట్రంప్ చెప్తే మధ్యలో ఆపేశారని దుయ్యబట్టారు. దేశ పౌరులు లెఫ్ట్ ఉద్యమంలో ఉంటే వారితో సీజ్్÷ర్ చేసి వారితో ఎందుకు చర్చలు జరపరని ప్రశ్నించారు. కేంద్రంలో ఫాసిస్ట్ మోడీ పాలనకు వ్యతిరేకంగా ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే తెలంగాణకు వస్తున్నారని తెలిపారు. జూలై 4నఎ ల్బీస్టేడియంలో జరిగే గ్రామస్థాయి అధ్యక్షుల సభలో ఖర్గే పాల్గొంటారని తెలిపారు. గ్రామ శాఖ అధ్యక్షులు నుంచి మండల, జిల్లా అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, అనుబంధ సంఘాలు రాష్ట్ర స్థాయి నేతల వరకు 25 వేల మంది ఈ సభలో పాల్గొంటారని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. కాగా.. ఎల్బీ స్టేడియంలో జులై 4న ఏర్పాటు చేయనున్న సభ ఏర్పాట్లను సోమవారంకాంగ్రెస్ నేతలు పరిశీలించారు.

## రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడిగా మాజీఎమ్మెల్సీ రామచందర్‌రావు..

(మొదటి తరువాయి)

పార్టీ అగ్రనాయకత్వం మొగ్గుచూపింది.

**ఆయన స్వస్థలం నల్లబండగూడెం..**

కోదాడ : రాంచందర్‌రావు స్వస్థలం కోదాడ మండలం నల్లబండగూడెం. ఆయన తండ్రి ఎన్‌వీ రాధాలక్ష్మణరావు ఉస్మానియా ఇంజినీరింగ్ కళాశాలలో ఆచార్యుడిగా విధులు నిర్వహించి ఉద్యోగ విరమణ పొందారు. రామచంద్ర రావు 1980–85 మధ్య ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఏబీవీపీ విద్యార్థి సంఘ నాయకుడుగా పని చేసి.. అంచెలంచెలుగా ఎదిగారు. ఓయూ లా కళాశాల విద్యార్థి సంఘ ఎన్నికల్లో జనరల్ సెక్రటరీగా గెలుపొందారు. ఆ తర్వాత బీజేపీలో కీలకపాత్ర పోషించారు. ఇంగ్లిష్, హిందీలో మంచి పట్టున్న రామచంద్రరావు పట్టభద్రుల ఎమ్మెల్సీగా హైదరాబాద్ –రంగారెడ్డి– మెదక్ నియోజకవర్గాల నుంచి గెలుపొంది నిరుద్యోగ సమస్య పరిష్కానికి కృషి చేయడంతోపాటు రాష్ట్రంలోని పలు సమస్యలపై శాసనమండలిలో తన గళం వినిపించారు.

**2025 జూలై 1, మంగళవారం తెలుగు పంచాంగం**




మాసం - పక్షం
మాసం: ఆషాఢ మాసం (అమాంత)
పక్షం: శుక్లపక్షం
తిథి
షష్ఠి: జూన్ 30, ఉదయం 8:19 నుండి
సప్తమి: జూలై 1, ఉదయం 7:08 నుండి జూలై 2, ఉదయం 5:39 వరకు
నక్షత్రం
పూర్వఫాల్గుణి: జూన్ 30, ఉదయం 6:26 నుండి
ఉత్తరఫాల్గుణి: జూలై 1, ఉదయం 6:13 నుండి జూలై 2, ఉదయం 5:51 వరకు
సూర్యోదయం - సూర్యాస్తమయం
సూర్యోదయం: ఉదయం 5:49
సూర్యాస్తమయం: సాయంత్రం 6:50
చంద్రోదయం - చంద్రాస్తమయం
చంద్రోదయం: ఉదయం 11:41
చంద్రాస్తమయం: రాత్రి 11:15
శుభ సమయాలు
అభిజిత్ ముహూర్తం: మధ్యాహ్నం 11:55 - 12:47
బ్రహ్మ ముహూర్తం: ఉదయం 4:10 - 4:58
అశుభ సమయాలు
రాహుకాలం: మధ్యాహ్నం 3:33 - 5:10
యమగండం: ఉదయం 9:05 - 10:42
గులిక కాలం: ఉదయం 7:28 - 9:05
దుర్ముహూర్తం: ఉదయం 8:27 -9:19బీ మధ్యాహ్నం 12:21 - 1:13
వర్జ్యం: సాయంత్రం 6:12 - 7:47

# మంథనిలో హై లెవల్ బ్రిడ్జికి స్థల పరిశీలన

-మంత్రి శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు అధికారుల పర్యటన




**మంథని, జూన్ 30 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

మంథని నియోజకవర్గ అభివృద్ధి పనుల సమీక్ష సందర్భంగా రాష్ట్ర ఐటీ & పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు బోయిన్పేట గంగాపురి మధ్య బోక్కల వాగుపై నిర్మించనున్న హై లెవల్ బ్రిడ్జికి స్థలాన్ని స్థానిక నాయకులతో కలిసి అధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఇఇ బలరామయ్య మాట్లాడుతూ, ఈ బ్రిడ్జ్‌ను గతంలో కూచిరాజ్‌పల్లి వద్ద ప్రతిపాదించినప్పటికీ, ప్రస్తుతం 160 కోట్ల రూపాయలతో చేపడుతున్న శ్రీపాద బైపాస్ ఫోర్లేన్ రహదారి నిర్మాణంతోపాటు, స్థానికుల సూచనల మేరకు బ్రిడ్జ్ స్థలంలో మార్పు చేయాలని మంత్రివర్యుడు ఆదేశించారని పేర్కొన్నారు. సమావేశంలో ఎఇఇ నిఖిల్, పలు శాఖల అధికారులు, కాంగ్రెస్ నాయకులు శశిభూషణ్ కాచె, పోలు శివ, ఉప్పట్ల శ్రీనివాస్, నక్క శంకర్, సురేందర్ రెడ్డి, గుండ రాజు, మోహన్, కిరణ్, నడిపి రాజు, సమ్మయ్య, అట్టెం రాజు, కృష్ణ, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి అడ్లూరికి ఘన స్వాగతం

-గొర్లకాపర్లకు పరిహార చెక్కుల పంపిణీ



**ధర్మారం, జూన్ 30 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

చామనపల్లి, బొమ్మరెడ్డిపల్లి గ్రామాల గొర్లకాపర్లకు జరిగిన నష్టం నిమిత్తం మంజూరైన పరిహార చెక్కులను రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జిల్లా కలెక్టర్ సమక్షంలో బాధిత కుటుంబాలకు అందజేశారు. అనంతరం నందిమేడారం గ్రామంలో 80 ఇందిరమ్మ ఇళ్ల ప్రెసిడింగ్ కాపీలు పంపిణీ, ?65 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్ల ప్రారంభోత్సవం, ?35 లక్షలతో చేపట్టనున్న కరెంట్ పోల్స్ ఏర్పాటు పనుల ప్రారంభోత్సవం కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మీడియాతో మాట్లాడుతూ, గత ప్రభుత్వం అవినీతిపై చర్యలు తీసుకోవడంలో బీజేపీ నేతలు ఎందుకు మౌనం వహించారన్న ప్రశ్నలు మంత్రి అడ్లూరి లేవనెత్తారు. “రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు సన్నబియ్యం, ఉచిత విద్యుత్, ఉచిత బస్సు ప్రయాణం, ఇందిరమ్మ ఇళ్లు, రుణమాఫీ, రేషన్ కార్డుల వంటి పథకాలు కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తోంది,” అని మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, యాదవ సంఘాల ప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరికలు.



**గజ్వేల్, జూన్ 30(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

గజ్వేల్ నియోజకవర్గంలోనీ మనోహరాబాద్ మండల కేంద్రంలో బిజెపి మరియు బిఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి మరియు ఫుడ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఎలక్షన్ రెడ్డి వీరికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న ప్రజా పాలన అభివృద్ధి పథకాలను చూసి కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఐలయ్య యాదవ్, సంద రవి యాదవ్, సంద వెంకటేశ్ యాదవ్, వెన్నెల్లి సత్తిరెడ్డి, సుధాకర్ రెడ్డి, నిమ్మల యాదగిరి, మహిపాల్ రెడ్డి, నాగిరెడ్డి, భాస్కర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, అశోక్ మరియు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో 46 ఫిర్యాదులు

-వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశం



**నాగర్‌కర్నూల్, జూన్ 30 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో 46 ధరఖాస్తులను స్వీకరించారు. అదనపు కలెక్టర్ పి. అమరేందర్ తో కలిసి ప్రజల నుండి వచ్చిన విజ్ఞప్తులను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ “ప్రజలు నమ్మకంతో సమస్యలు చెప్పుకుంటే, వాటిని వెంటనే పరిష్కరించాల్సిన బాధ్యత మనదే,” అని పేర్కొన్నారు.

తిరస్కరించే ధరఖాస్తుల విషయాన్నీ స్పష్టంగా వివరణాత్మకంగా తెలియజేయాలని అధికారులను ఆదేశించారు. నిర్ణీత కాలంలో చర్యలు తీసుకుని వాటిని ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని సూచించారు. కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# లూర్ధు నగర్ వృద్ధాశ్రమాన్ని సందర్శించిన న్యాయ సేవ సంస్థ సెక్రటరీ



**నాగర్‌కర్నూల్, జూన్ 30 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

రాష్ట్ర హైకోర్టు ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవ సంస్థ సెక్రటరీ నసీం సుల్తానా లూర్ధు నగర్ (బిజినపల్లి) వృద్ధాశ్రమాన్ని సోమవారం సందర్శించారు ఈ సందర్భంగా వృద్ధులతో మాట్లాడి వారి ఆరోగ్యం, వసతులపై ఆరాతీశారు. వంటగది, ఆహార నాణ్యత, పర్యావరణం పరిశీలించిన ఆమె ు వ్యాయామం, యోగాతో ఆరోగ్యంగా ఉండాలని, వృద్ధులను ఉత్సాహపరిచారు. జానపద గేయాలు పాడించి వారితో నవ్వులు పంచుకున్నారు. వృద్ధుల సమస్యలు తమ దృష్టికి తీసుకురావాలని ఆమె కోరారు. అనంతరం వారికి పండ్లు, బిస్కెట్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో శ్రీరామ్ ఆర్య (డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్), మెస్సీ థామస్, సిస్టర్స్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కరీంనగర్ లయన్స్ క్లబ్ లక్ష్మీనగర్ 10వ ఇన్స్టాలేషన్




**కరీంనగర్, జూన్ 30 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ లక్ష్మినగర్ 10వ ఇన్స్టాలేషన్ సెరిమనీ సోమవారం ఉదయం 9:30 గంటలకు స్థానిక మైత్రి హోటల్‌లో ఉత్సాహభరితంగా జరిగింది. కార్యక్రమానికి చీఫ్ గెస్టుగా హాజరైన చిదుర సురేష్ నూతన కార్యవర్గానికి ప్రమాణస్వీకారం నిర్వహించారు. క్లబ్ ప్రెసిడెంట్‌గా జిల్లా వేణుగోపాల్ బాధ్యత స్వీకరించగా, సెక్రటరీగా బోలసాని లక్ష్మన్, ట్రెజరర్‌గా రాచమళ్ళ శ్రీనివాస్ చేపట్టారు. కార్యక్రమంలో ఎలగందుల మునిందర్, లియో చైర్మన్ కొంజర్ల నవీన్ కుమార్, కొండ రాంబాబు, గుడిసె రాజేంద్రప్రసాద్, లంబు సుధాకర్ రెడ్డి, కాముని తిరుమలేశ్ తదితరులు పాల్గొని వేడుకకు ఉజ్వలతను అందించారు.

# అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే వీర్లపల్లి



**షాద్ నగర్, జూన్ 30 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

షాద్ నగర్ మున్సిపాలిటీ పరిధిలోని 22వ వార్డు భగత్‌సింగ్ కాలనీలో సోమవారం ఉదయం అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కొబ్బరికాయ కొట్టి సీసీ రోడ్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ రోడ్ నిర్మాణానికి మున్సిపల్ నిధుల నుంచి రూ. 7.5 లక్షలు మంజూరయ్యాయి. కార్యక్రమాన్ని మాజీ మున్సిపల్ కౌన్సిలర్ నడికుడ సరిత యాదగిరి యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రతి కాలనీ అభివృద్ధే తమ లక్ష్యమని, ప్రజల సౌకర్యం కోసం మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ప్రజల భాగస్వామ్యంతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సునీత, మాజీ చైర్మన్ అగునూరి విశ్వం, మున్సిపల్ ఇంజినీర్లు రాయుడు, సాయి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు చెన్నయ్య ముదిరాజ్, నాయకులు బస్వం అప్ప, తిరుపతిరెడ్డి, బాలరాజ్ గౌడ్, నడికుడ యాదగిరి యాదవ్, పెద్దరాజు, మాజీ కౌన్సిలర్ శ్రీనివాస్, శ్రీశైలం గౌడ్, మాధవులు, జమ్రుద్ ఖాన్, అర్జున్ లక్ష్మణ్, శ్రీధర్, రోమియో రమేష్, విప్పల వెంకటేష్, నరసింహులు యాదవ్, కింది భాయ్ మహేందర్, బీరప్ప, మంగలి సురేష్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# అమెరికా విధానాలపై ఉద్యమానికి పిలుపు

-ఏఐవైఎఫ్ రాష్ట్ర నేత యుగంధర్




**కరీంనగర్, జూన్ 30 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

దేశ ప్రజల ప్రయోజనాలను అమెరికాకు తాకట్టు పెడుతున్న కేంద్ర ప్రభుత్వం విధానాలను నిరసిస్తూ, జూలై 2న ఢిల్లీలోని అమెరికా రాయబార కార్యాలయాన్ని ముట్టడించనున్నట్లు అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) రాష్ట్ర సహాయ కార్యదర్శి బ్రాహ్మణపల్లి యుగంధర్ తెలిపారు. కరీంనగర్ బస్టాండ్ వద్ద ప్రచార గోడపత్రిక ఆవిష్కరిస్తూ ఆయన మాట్లాడుతూ “మోదీ ప్రభుత్వం దేశ ప్రతిష్టను బలిగొడుతూ, అమెరికా అధ్యక్షుడికి వత్తాసు పలుకుతోంది. ట్రంప్ వ్యాఖ్యలను ఖండించలేకపోయిన ప్రధాని, భారతీయులపై అమెరికా దుర్వినియోగం ఎదిరించడంలో విఫలమయ్యారు,” అని విమర్శించారు. ‘హౌడీ మోదీ’, ‘నమస్తే ట్రంప్’ వంటి ప్రచార కార్యక్రమాలకు వందల కోట్ల ప్రజాధనం ఖర్చు చేస్తూ, యువత ఉపాధి అవసరాలను పూర్తిగా విస్మరించారని ఆరోపించారు. యువతంతా జూలై 2 ఛలో రాయబార కార్యాలయానికి భారీగా తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయకులు కనకం ప్రవీణ్, చరణ్, మధు, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# పదవి విరమణ సన్మాన మహెూత్సవంలో పారిజాత నర్సింహారెడ్డి

-బడంగ్పేట్ జిల్లా ఉన్నత పాఠశాలల్లో బస్సు వెంకట నారాయణ రెడ్డి పదవి విరమణ




**బడంగ్పేట్,జూన్ 30 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పోరేషన్ లోని బడంగ్ పేట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సైన్స్ ఉపాధ్యాయులుగా ఉద్యోగ బాధ్యతలు నిర్వహించిన బుస్సు వెంకట నారాయణ రెడ్డి ఉద్యోగ విరమణ సన్మాన మహెూత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ మేయర్ చిగిరింత పారిజాత నరసింహారెడ్డి. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉపాధ్యాయులుగా ఉద్యోగ విరమణ చేపడుతున్న నారాయణ రెడ్డి కి శుభాకాంక్షలు తెలియజేశారు. నేటి బాలలే రేపటి పౌరులు అని నానుడి ఉండేది అటువంటి బాలలను రేపటి తరాలకు ఆదర్శప్రాయంగా ఉండేందుకు వారికి విద్యా బుద్దులతో పాటు క్రమ శిక్షణ నేర్పడంలో అందరి కన్నా ఉపాధ్యాయులుగా పాత్ర కీలకం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు పెద్దబావి సుదర్శన్ రెడ్డి, నాయకులు రాళ్లగూడెం శ్రీనివాస్ రెడ్డి, గట్టు బాలకృష్ణ, బొల్లపల్లి కుమార్, ఉపాధ్యాయులు జగదీశ్వర్ రెడ్డి, వెంకట రమణ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, రాజశేఖర్, సంగీత, పరమేశ్ తదితరులు పాల్గొన్నారు.

# పాఠకులకు గమనిక:




మీరు ఎదుర్కొంటున్న సమస్యలను వివరణాత్మకంగా మాకు తెలియజేయండి. ప్రభుత్వ అధికారుల మరియు ప్రజల మధ్య వారధిగా నిలిచి, మా ప్రత్యేక విలేకరుల బృందం సంబంధిత అధికారులను సంప్రదించి, పరిష్కారం కోసం కృషి చేస్తుంది.

నిజం బయటికి తీయడం కోసం , నిజాయితీ కోసం నీలగిరి ఎక్స్‌ప్రెస్! న్యూస్ సంప్రదించండి.

అన్నివేళలా మీతో పాటు ఉంటుంది

ఇమెయిల్: neelagiriexpress@gmail.com

సంప్రదింపు నెంబర్: 9705770909

మీ ప్రతిభావంతమైన భాగస్వామ్యంతో సమాజానికి మంచి మార్పు తీసుకురావడం మా లక్ష్యం.

**మీ గొంతుకకు మేమే వేదిక - నీలగిరి ఎక్స్‌ప్రెస్!**

## వేసవి కాలం పోయి వర్షాకాలం వచ్చినా ప్రజల దాహార్తి తీర్చలేని రేవంత్ సర్కార్

**చెరువుల సుందరీకరణ పనులను పర్యవేక్షించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి**



బడంగ్పేట్ జూన్ 30 (నీలగిరి ఎక్స్ ప్రెస్)

రంగారెడ్డి జిల్లామహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కురుమల్గూడ గ్రామంలో చెరువు అభివృద్ధి పనులను మహేశ్వరం ఎమ్మెల్యే, సబితా ఇంద్రారెడ్డి పర్యవేక్షించారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, గతంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో ఈ చెరువు సుందరీకరణకు కోటి రూపాయల నిధులు మంజూరైనట్టు తెలిపారు. ప్రాజెక్ట్‌లో భాగంగా చేపట్టిన పనులను పరిశీలించిన ఎమ్మెల్యే, మిగిలిన పనులు కూడా వేగంగా పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని కాంట్రాక్టర్‌కు ఆదేశాలు జారీచేశారు. అంతేకాకుండా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో మిషన్ భగీరథ ట్యాంకులు కోట్ల రూపాయలు వేచించి నిర్మించిన ప్రారంభోత్సవానికి నోచుకోని ట్యాంకులు వేసవికాలం పోయి వర్షాకాలం వచ్చినా ట్యాంకులు ప్రారంభించారు ప్రజలకు మంచినీళ్లు అందించారు ఇకనైనా ట్యాంకులు ప్రారంభోత్సవం చేసి ప్రజల దాహార్తి తీర్చాలని రేవంత్ సర్కార్కు సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ భద్ర ముని రోహిణి రమేష్, టేకుల భాస్కర్ రెడ్డి, పొన్న జంగయ్య, భాస్కర్, కే అశోక్, కీసరి భాస్కర్ రెడ్డి, కరీం, గడ్డం వెంకటరెడ్డి,మర్రి నరసింహారెడ్డి, మర్రి జగన్మోహన్ రెడ్డి, అంకం కుమార్ గౌడ్, కోటగిరి జంగయ్య, పన్నాల కృష్ణారెడ్డి, నరేష్ చారి, తదితరులు పాల్గొన్నారు.

## జీవితాన్నే విద్యా సేవకు అంకితం చేసిన దంపతులకు ఘన వీడ్కోలు.

**-ఉద్యోగ విరమణ కార్యక్రమంలో బి.వెంకటనారాయణ రెడ్డి దంపతులను సన్మానించిన ఎమ్మెల్యే సబితా.**





బడంగ్పేట్ జూన్ 30 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని జిల్లా పరిషత్ హై స్కూల్ ఆవరణలో నిర్వహించిన ఉద్యోగ విరమణ కార్యక్రమంలో మాజీ మంత్రి,మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బి.వెంకటనారాయణ రెడ్డి దంపతులను శాలువాతో సత్కరించి,వారి సేవలను అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ స్వర్ణకంటి అర్జున్,పెద్దబావి ఆనంద్ రెడ్డి,పెద్దబావి శ్రీనివాసరెడ్డి,బోయపల్లి శేఖర్ రెడ్డి,భీమిడి జంగారెడ్డి,నరేందర్ రెడ్డి,మర్రి నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎస్పీ ప్రజావాణిలో 15 ఫిర్యాదులు

**సమస్యల పరిష్కారానికి ఆదేశాలు**



నాగర్‌కర్నూల్, జూన్ 30 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)

జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో 15 ఫిర్యాదుదారులు హాజరై తన సమస్యలు వెల్లడించారు. వారితో వ్యక్తిగతంగా మాట్లాడిన ఎస్పీ, భూ తగాదాలపై వచ్చిన 10 ఫిర్యాదులు, న్యాయనివారణ కోరుతూ వచ్చిన 5 ఫిర్యాదులపై పూర్తి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం సంబంధిత పోలీసు అధికారులకు తక్షణమే పరిశీలించి చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశాలు జారీ చేశారు.

## జూలై 7న ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు సిద్ధం



జల్‌పల్లి, జూన్ 30 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)

జులై 7న జరగనున్న ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవాన్ని గ్రామ స్థాయిలో పండుగ వాతావరణంలో నిర్వహించాలని జల్‌పల్లి గ్రామంలో మాదిగల చైతన్య సమావేశం జరిగింది. మహాజన నాయకుడు మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు, నూతన గ్రామ కమిటీల నిర్మాణం చేపడుతున్న సందర్భంగా ఈ సమావేశం నిర్వహించారని నిర్వాహకులు తెలిపారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ సీనియర్ నాయకులు బోర్ర రవి మాదిగ, మస్కూరి సుధాకర్ మాదిగ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. జాతి ఉద్యమ చరిత్ర, సమకాలీన పరిస్థితులు, మాదిగ సమాజ భవిష్యత్తుపై చర్చిస్తూ, గ్రామంలో జెండా గద్దె ఏర్పాటుతో పాటు అన్ని కులాల ప్రజల భాగస్వామ్యంతో వేడుకలు నిర్వహించాలని తీర్మానించారు.

**గ్రామ కమిటీ బాధ్యతలు చేపట్టినవారు:** అధ్యక్షుడు యంజాల దేవేందర్ మాదిగ, ఉపాధ్యక్షుడు జామ బాలకృష్ణ, ప్రధాన కార్యదర్శి యంజాల రోహిత్, కోశాధికారి దోర్నాల గణేష్, సలహాదారులు గద్దల రవీందర్, గుడ్డల మహేందర్, కంచ మహేందర్ తదితరులు.

## వనపర్తి డీఈఓ పై చర్యలు తీసుకోవాలి

**-తెలంగాణ సామాజిక విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మీసాల లక్ష్మీనివాసు**



వనపర్తి,జూన్ 30 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):

వనపర్తి జిల్లాలో ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా ప్రైవేట్ పాఠశాలలు విధివిధానాలు పాటించకపోవడంపై తెలంగాణ సామాజిక విద్యార్థి సంఘం రాష్ట్ర నాయకులు ఈరోజు స్కూల్ ఆఫ్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ నవీన్ నికోలస్ (ఐఏఎస్)ని కలిశారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మీసాల లక్ష్మీనివాసు మాట్లాడుతూ:-వనపర్తి జిల్లా డీఈఓ విద్యాశాఖ నిబంధనలను పాటించకపోతున్నారన్నారు. ముఖ్యంగా పాఠశాల ముందు స్థలంలో టెక్నో టాలెంట్ గ్రామర్ అనే ప్రైవేట్ స్కూల్ యాజమాన్యం విద్యార్థులను నిర్మాణం పూర్తికాని భవనంలో చదివిస్తుండటంతో పాటు,ఖరీదైన పుస్తకాలు అమ్మించడం కొనసాగుతోందని ఆరోపించారు. ఈ అంశాలపై ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా డీఈఓ స్పందించకపోవడం దురదృష్టకరమన్నారు. సమావేశంలో డైరెక్టర్ స్పందిస్తూ – పూర్తి సమాచారం జిల్లా కలెక్టర్ నుంచి పొందిన తరువాత,తప్పకుండా తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి మానాజీ పేట్ రమేష్ గౌడ్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బెస్త యాదగిరి,రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు.

# కరీంనగర్ శివాలయంలో మంత్రి అడ్లూరి ప్రత్యేక పూజలు



కరీంనగర్, జూన్ 30 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)

ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సోమవారం పాత బజార్ శివాలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## సర్కారు బడులకు ప్రతిష్ఠ పెరగాలి

**-ఎమ్మెల్యే కవ్వంపల్లి**



మానకొండూర్, జూన్ 30 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)

ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ బడులు నిలవాలన్నదే ప్రభుత్వ ఉద్దేశమని మానకొండూర్ ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణ స్పష్టంచేశారు. అన్నారం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో రూ.20 లక్షలతో నిర్మించనున్న ప్రహరీగోడకు సోమవారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన వేగంగా జరుగుతున్నప్పటికీ, బోధనా ప్రమాణాల పెంపు అవసరమన్నారు. విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులదేనని, బోధనా సామర్థ్యాన్ని నిరంతరం మెరుగుపరచుకోవాలన్నారు. విషయంపై నైపుణ్యాన్ని పెంపొందించడంలో ఉపాధ్యాయులు మరింత నిబద్ధత చూపాలని కోరారు. “గణితంలో అబాకస్, భాషలపై నైపుణ్యం, లాజికల్ రీజనింగ్‌పై పట్టుదల ు ఇవే ఉపాధ్యాయులను విద్యార్థుల అభిమానంగా మార్చుతాయ్,” అన్నారు. ప్రపంచ యుద్ధాలు, ప్రసిద్ధ నాయకుల జీవితాలను ఉదాహరణగా వివరించి విద్యార్థుల్లో చైతన్యం నూరిపోశారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఓదెలు యాదవ్, కాంగ్రెస్ నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సిగాచి ప్రమాద బాధితులను పరామర్శించిన మంత్రి వివేక్ వెంకటస్వామి




హైదరాబాద్, జూన్ 30 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)

సిగాచి కెమికల్ ఫ్యాక్టరీలో జరిగిన రియాక్షన్ బ్లాస్ట్‌లో గాయపడిన కార్మికులను కార్మిక, గనుల శాఖ మంత్రి డా. జి. వివేక్ వెంకటస్వామి, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర సోమవారం ప్రణమ్ హాస్పిటల్‌లో పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న ఆయన, ప్రభుత్వం తరఫున పూర్తి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఫ్యాక్టరీ యాజమాన్యం నుంచి సమగ్ర నివేదిక కోరిన మంత్రులు ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ‘కార్మికుల హక్కులను పరిరక్షించడం ప్రభుత్వ బాధ్యత. బాధితులకు అన్ని విధాల సహాయం అందిస్తాం,” అని మంత్రి పేర్కొన్నారు.

## లయన్ దత్తాగౌడ్‌కు లయన్స్ క్లబ్ నుంచి గౌరవ పురస్కారం




కరీంనగర్, జూన్ 30 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)

పేదలకు ఉచిత కంటి శస్త్రచికిత్సలు నిర్వహించినందుకు లయన్స్ క్లబ్ విజన్‌కేర్ వ్యవస్థాపక అధ్యక్షుడు లయన్ పూదరి దత్తాగౌడ్‌కు ప్రశంసా పురస్కారం లభించింది. మంచిర్యాలలో జరిగిన కార్యక్రమంలో గవర్నర్ నడిపెల్లి వెంకటేశ్వర్‌రావు ఈ పురస్కారం అందజేశారు.

# ప్రకృతికి ప్రతిబింబమైన లోగో ఆవిష్కరణ







-చెట్టు = అమ్మ చెత్త = రోగం
-పర్యావరణ పరిరక్షణలో వినూత్న దిశగా 'పర్యావరణ పరిరక్షణ సమితి'
-మంత్రి వివేక్ వెంకటస్వామి చేతుల మీదుగా లోగో ఆవిష్కరణ
-పర్యావరణ పరిరక్షణ సమితి సామాజిక సేవలపై మంత్రివర్యులు వివేక్ వెంకటస్వామి ప్రశంస

**హైదరాబాద్, జూన్ 30 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ప్రకృతి పరిరక్షణకు అంకితమై 14 సంవత్సరాలుగా పచ్చదనం ప్రేరేపణలో విశేష పాత్ర పోషిస్తున్న పర్యావరణ పరిరక్షణ సమితి తాజాగా రూపొందించిన లోగోను రాష్ట్ర ప్రభుత్వ మంత్రి వివేక్ వెంకటస్వామి తన నివాసంలో ప్రత్యేకంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంస్థ చేస్తున్న సేవా కార్యక్రమాలను మంత్రి హృదయపూర్వకంగా అభినందించారు.

**'చెట్టు = అమ్మ', 'చెత్త = రోగం' – మారుమూలల వరకూ వ్యాప్తి**

సమాజ చైతన్యానికి సందేశాత్మకంగా నిలిచిన 'చెట్టు = అమ్మ, చెత్త = రోగం' అనే నినాదాన్ని గత దశాబ్ద కాలంగా గ్రామీణ ప్రాంతాల నుంచి నగర శివార్ల వరకూ విస్తరిస్తూ మానవ విలువలకు బీజం వేసిన ఈ సంస్థ సేవా దృక్పథాన్ని మంత్రి ప్రశంసించారు.




విద్యా సంస్థలలో గ్రీన్ ఇండియా – క్లీన్ ఇండియా – డ్రీం ఇండియా ప్రాజెక్టుల ప్రారంభం ద్వారా విద్యార్థులలో పర్యావరణ చైతన్యం పెరిగిందన్నారు. సంస్థ ద్వారా ప్రజలకు తక్కువ ధరలో సంప్రదాయ, శుద్ధమైన, ఆరోగ్యకరమైన ఆహార పదార్థాలు అందించడమే కాకుండా, అనేక మందికి ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నదన్న అంశాన్ని మంత్రి ప్రస్తావించారు.

"ఇలాంటి సంస్థలు సమాజ మార్పుకు నిదర్శనం. ప్రభుత్వం తరపున మా సంపూర్ణ మద్దతు ఉంటుందని, అవసరమైన ప్రతిసారి నా ఇంటి తలుపు ఈ సంస్థకు తెరిచే ఉంటుంది" అని ఆయన స్పష్టం చేశారు.

**కలెక్టరేట్‌లో అధికారిక ఆవిష్కరణ**

పర్యావరణ పరిరక్షణ సమితి లోగోను హైదరాబాద్ కలెక్టర్ హరిచందన కలెక్టరేట్ కార్యాలయంలో ప్రకృతికి అంకితంగా ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, "స్వచ్ఛమైన జీవనశైలికి సంకేతంగా చెట్టు = అమ్మ అనే నినాదం ఎంతగానో అవసరం. చెత్త = రోగం అనే మాట సామాజిక బాధ్యతను గుర్తుచేస్తుంది" అని అభిప్రాయపడ్డారు. సంస్థ కార్యక్రమాల పట్ల ప్రజల స్పందనను చూసి తాను సంతృప్తి చెందానని, అవసరమైతే ప్రభుత్వ యంత్రాంగం తరపున తాము అండగా ఉంటామని కలెక్టర్ హరిచందన స్పష్టం చేశారు.

సమాజంలోని వివిధ వర్గాలు స్వచ్ఛందంగా భాగస్వామ్యం కావడం సంస్థకు నూతన ఉత్సాహాన్ని అందిస్తోందన్నారు. ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణ సమితి **చైర్మన్ నరేష్ దండు మాట్లాడుతూ** "ఈ అవకాశాన్ని కల్పించిన ముఖ్యమంత్రి 'రిజింగ్ తెలంగాణ' టీమ్‌కు, అలాగే లోగో ఆవిష్కరణకు సహకరించిన కలెక్టర్ హరిచందన గారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం" అని తెలిపారు.

# చెట్టు = అమ్మ, చెత్త = రోగం

చెట్టు మన జీవితానికి అమ్మంత ప్రాముఖ్యమైనది. అది మనకు ప్రాణవాయువును అందిస్తుంది, ప్రకృతిని సంరక్షిస్తుంది, మన శ్రేయస్సుకు తోడ్పడుతుంది. చెట్టు ఉంటే జీవితం ఉందని చెప్పడం అసత్యం కాదు. మరోవైపు, చెత్త అనేది రోగాలకు కారణమవుతుంది. చెత్త ఎక్కడైతే పేరుకుపోతుందో అక్కడ పర్యావరణం కలుషితమవుతుంది, నీరు, గాలి, నేల నాశనం అవుతాయి.

**చెట్టు ఎలా అమ్మలా ఉంటుంది:**
-మనకు ఆక్సిజన్ అందిస్తుంది.
-నీడ, చల్లదనం, ఆహారం, చెక్క, ఔషధాలు అందిస్తుంది.
-ప్రకృతి మనుగడలో కీలక పాత్ర పోషిస్తుంది.

**చెత్త ఎలా రోగంగా మారుతుంది:**
-చెత్త పేరుకుపోతే దోమలు, చీమలు, బ్యాక్టీరియా పుట్టుక.
-కాలుష్యం వల్ల శ్వాసకోశ, నీరు మరియు ఆహారానికి సంబంధించిన రోగాలు.

చెట్టు మన జీవితానికి అమ్మవంటిది. అందుకే మనం చెట్లను నాటాలి, వాటిని కాపాడాలి.
చెత్త మన జీవనానికి రోగం. అందుకే చెత్తను తగ్గించాలి, పునర్వినియోగం చేయాలి, పర్యావరణాన్ని స్వచ్ఛంగా ఉంచాలి.

"ప్రకృతిని ప్రేమిద్దాం, జీవనాన్ని కాపాడుకుందాం!"
మీ నరేష్ దండు సామాజిక కార్యకర్త

# కందుకూర్ రైతులకు జొన్నల బ్యాగ్స్ పంపిణీ

-జాతీయ ఆహార భద్రత మిషన్ జొన్నల బ్యాగులోను రైతులకు అందజేసిన నాయకులు




**మహేశ్వరం,జూన్ 30 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలో.. మహేశ్వరం మార్కెట్ కమిటీ కార్యాలయము దగ్గర కందుకూరు మండల రైతులకు జొన్నలు బ్యాగ్స్ 4 కిలోల కిట్స్ అధిక నాణ్యత గల, జన్యుపరంగా స్వచ్ఛమైన విత్తనాలు,ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణ నాయక్, వైస్ చైర్మన్ సిహెచ్ యాదయ్య, ఏడిఏ ఎం. సుధారాణి కందుకూరు మండల వ్యవసాయ అధికారి వై. లావణ్య ఏఈఓ శ్రీహరి,మార్కెట్ కమిటీ డైరెక్టర్స్ శివగల యాదయ్య, వెంకట్ రెడ్డి, అల్లే బిక్షపతి, ప్రశాంత్ కుమార్, సురేందర్, జావిద్, యుగేందర్ గౌడ్, పుష్ప దర్శన్, తదితరులు పాల్గొన్నారు.

# ట్రంప్, నెతన్యాహుపై ఇరాన్ ఫత్వా..

-వీరిద్దరూ దేవుడికి శత్రువులని ఆగ్రహం

**టెహ్రాన్ –జూన్ 30 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహులపై ఇరాన్‌లోని అగ్ర శ్రేణి షియా మత పెద్ద ఫత్వా జారీ చేశారు. ట్రంప్, నెతన్యాహు దేవుడికి శత్రువులని ఆగ్రహం వ్యక్తం చేశారు. వీరిద్దరూ ఇస్లామిక్ రిపబ్లిక్ నేతను బెదిరిస్తున్నారని, ప్రపంచ ముస్లింలంతా ఏకమై, వీరిద్దరినీ గద్దె దించాలని పిలుపునిచ్చారు. గ్రాండ్ అయతొల్లా నాసెర్ మకరెమ్ షిరాజీ నుంచి ఈ డిక్రీ విడుదలైంది. ఇరాన్ నేతను బెదిరించే వ్యక్తిని లేదా ప్రభుత్వాన్ని దేవునిపై యుద్ధం ప్రకటించినట్లుగా పరిగణిస్తామని పేర్కొంది. ముస్లింలు లేదా ఇస్లామిక్ ప్రభుత్వాలు ఇటువంటి శత్రువుకు సహకరించడాన్ని నిషేధించినట్లు తెలిపింది. ఈ శత్రువులు తమ తప్పుడు మాటలు, చేతలకు పశ్చాత్తాపపడేలా చేయవలసిన అవసరం ప్రపంచవ్యాప్తంగా ఉన్న అందరు ముస్లింలకు ఉందని చెప్పింది.

# ఎమ్మెల్యే కూన శ్రీశైలంను కలిసిన లక్ష్మిగంగా ఎంక్లేవ్ కాలనీవాసులు



**హైదరాబాద్, జూన్ 30 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని 132 జీడిమెట్ల డివిజన్, పైప్‌లైన్ రోడ్‌లో ఉన్న శ్రీ లక్ష్మిగంగా ఎంక్లేవ్ కాలనీవాసులు సోమవారం మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ను కలిసి తమ సమస్యలు వినిపించారు. ఇప్పటికీ 20 సంవత్సరాలుగా 350 కుటుంబాలు నివసిస్తున్న ఈ కాలనీలో రోడ్డు వైడెనింగ్ పేరుతో 40 ఫీట్ల రహదారిని 60 ఫీట్లకు విస్తరించేందుకు అధికారులు మార్కింగ్ చేశారని, దీనివల్ల తమ నివాసాలు ప్రభావితమవుతున్నాయని వారు ఆందోళన వ్యక్తం చేశారు. తమ కుటుంబాలను ఆదుకోవాలని వినతిపత్రం అందజేశారు. దీనిపై వెంటనే స్పందించిన కూన శ్రీశైలం గౌడ్ సంబంధిత అధికారులతో చర్చించి న్యాయసమ్మతంగా పరిష్కారం కోసం కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో బాలప్ప, బండి శ్రీనివాస్ గౌడ్, కాలనీ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, రమణ రెడ్డి, పెంటరెడ్డి, కృష్ణయ్య, కౌశిక్, సురేందర్ ప్రసాద్, నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# చోక్కనపల్లికి విద్యుత్ స్తంభాల మంజూరు



**వెల్దండ, జూన్ 30 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** చోక్కనపల్లి గ్రామానికి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో 12 విద్యుత్ స్తంభాలు మంజూరు అయ్యాయి. గ్రామ అభివృద్ధికి ఎమ్మెల్యే సేవలు ఎనలేనివని సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్ తెలిపారు. స్తంభాల ఏర్పాటుతో విద్యుత్ సౌకర్యాలు మెరుగవుతాయని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సాయి రెడ్డి, రషీద్, తిరుపతి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# జ్ఞానేశ్వర్ కు ఘన వీడ్కోలు

– సత్కారంలో భాగమైన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి.



**మీర్పేట్ జూన్ 30 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ రెడ్డిపల్లి జ్ఞానేశ్వర్ పదవి వీడ్కోలు సభ సామ యాదిరెడ్డి గార్డెన్‌లో అట్టహాసంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన మహేశ్వరం ఎమ్మెల్యే,మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి,జ్ఞానేశ్వర్ దంపతులను శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేసి,జ్ఞాపికను బహూకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జ్ఞానేశ్వర్ పరిపాలనలో మున్సిపల్ పరంగా అనేక అభివృద్ధి కార్యక్రమాలు అమలయ్యాయి. ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో ఆయన ప్రత్యేకమైన దృష్టిని పెట్టారు"అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి,దిండు భూపేష్ గౌడ్,అరకల భూపాల్ రెడ్డి,మేకల రవీందర్ రెడ్డి,సిద్దాల లావణ్య బీరప్ప,పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి,విజయ్,మదారి రమేష్,రాజ్ కుమార్,పల్లె జంగయ్య,సునీత బాలరాజ్,సుర్విలత,వీర రాఘవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నరసింహారెడ్డి మృతదేహానికి నివాళులర్పించిన పారిజాత నర్సింహారెడ్డి

## నరసింహారెడ్డి మరణం పార్టీకి తీరని లోటు



**బడంగ్పేట్ జున్ 30 (నీలగిరి ఎక్స్ ప్రెస్)** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అల్మాస్గూడ మధుర నగర్ లో నివాసం ఉండే పేరు మల్ల నరసింహ రెడ్డి మృతి చెందారు అన్న వార్త తెలుసుకున్న వెంటనే మాజీ మేయర్ చిరిగింత పారిజాత నరసింహారెడ్డి అక్కడికి చేరుకొని మృతదేహానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చరించడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు బోయపల్లి రాఘవేందర్ రెడ్డి మరియు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

# ప్రైవేట్ పాఠశాలల పై పూచికట్టు వేయాలి

**- బీఆర్ఎస్వి రాష్ట్ర కార్యదర్శి ఎండి షోయబ్**





**మిర్యాలగూడ, జూన్ 30 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
బీఆర్ఎస్వి రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు మిర్యాలగూడలో నిర్వహించిన బడి బాట కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ఎండి షోయబ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మండల అధ్యక్షుడు అంజి యాదవ్ ఆధ్వర్యంలో జయ, ఎస్పిఆర్ పాఠశాలల్లో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా షోయబ్ మాట్లాడుతూ ం పాఠశాలలలో సరైన మౌలిక వసతులు లేకపోవడమే కాకుండా, పుస్తకాలు, యూనిఫార్ముల పేరిట అధిక మొత్తాలకు అమ్మకాలు జరుపుతున్నట్టు గుర్తించామని తెలిపారు. ఇప్పటికే పీజుల భారాన్ని మోస్తున్న తల్లిదండ్రులపై మరింత భారం మోపడటం బాధాకరమన్నారు. ప్రైవేట్ పాఠశాలలపై తక్షణమే అధికార నిఘా పెంచాలని, స్థానిక ఎంఈఓ, సబ్ కలెక్టర్ దీనిపై స్పందించాలని కోరారు. రెండు సంవత్సరాలుగా రాష్ట్రానికి విద్యాశాఖ మంత్రి లేకపోవడాన్ని ఆయన తీవ్రంగా విమర్శించారు. ముఖ్యమంత్రి విద్యాశాఖను నిర్వీర్యంగా మార్చేశారని ధ్వజమెత్తారు. ప్రైవేట్ విద్యా సంస్థల్లో పీజులపై నియంత్రణకు నిర్దిష్ట పీజు పట్టిక విడుదల చేయాలని, ప్రభుత్వం వెంటనే సమీక్ష జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బడి బాట కార్యక్రమాన్ని అన్ని విద్యాసంస్థల్లో కొనసాగిస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో మహేష్, శివ శివనాయక్, సురేష్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# 55 లక్షలతో సిసిరోడ్ శంకుస్థాపన చేవెళ్ల ఎమ్మెల్యే



**శంకర్ పల్లి,జూన్ 30 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకవర్గం శంకర్ పల్లి మండల పరిధిలోని సంకేపల్లి గ్రామంలో 55 లక్షల రూపాయల వ్యయంతో బిటీ సిసి రోడ్ కు శంకుస్థాపన చేసిన చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య, అనంతరం మీడియాతో మాట్లాడుతూ..పరిష్కరిస్తానంటూ రాబోయే రోజుల్లో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలపై పోరాడుతూ రాష్ట్ర అభివృద్ధికై మంత్రివర్గంతో కృషి చేస్తామని అన్నారు. ఈ రోడ్లను నన్నత ప్రమాణాలతో నిర్మించి సరైన సమయానికి పోస్ట్ చేయాలని కాంటాక్ట్ ను ఆదేశించారు. చేవెళ్ల నియోజవర్గం అభివృద్ధికి నా కృషి ఎల్లవేళలా ఉంటుంది ప్రజల సమస్యగా భావించి ప్రజలకు ఓదోడు వాదోడుగా ఉంటానని అన్నారు.ప్రతి గ్రామంలో సిసి రోడ్లకు శంకుస్థాపన నాంది వేస్తామని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నిరంతరం పార్టీ కోసం కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలోని కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు ప్రభుత్వ అధికారులు మాజీ సర్పంచ్ ఇందిరా లక్ష్మణ్, మాజీ ఎంపిటిసి సంజీవరెడ్డి, తదితరులు కాంగ్రెస్ పార్టీ గ్రామ ఇందిరమ్మ కమిటీ సభ్యులు పాల్గొన్నారు...

## ఎల్బిస్టేడియం ను పరిశీలించిన పీసీసీ చీఫ్, మంత్రులు, కాంగ్రెస్ నేతలు...



**హైదరాబాద్, జూన్ 30(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
జూలై 4 వ తేదీ ఎల్బీ స్టేడియంలో జరిగే గ్రామస్థాయి అధ్యక్షుల సమావేశానికి ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే హాజరు కానుండడంతో సభ ఏర్పాట్లను కాంగ్రెస్ నేతలు సభ వేదికను పరిశీలించారు. సభ కు వచ్చే వారికి ఇబ్బందులు కలగకుండా చర్యలు, స్టేజి, పార్కింగ్, వీఐపీ ఎంట్రన్స్ తదితర వాటిని ఎల్బిస్టేడియం ను పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి పరిశీలించారు. వారితో పాటు ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్యే దానం నాగేందర్, మాజీ ఎంపీ విహెచ్, ఖైరతాబాద్ డీసీసీ అధ్యక్షులు రోహిణ్ రెడ్డి, సాట్ చైర్మన్ శివసేన రెడ్డి, మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్ వైస్ చైర్మన్ ఫహీం ఖురేషి, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జూబ్లీహిల్స్ ఫిల్మ్ నగర్ 18 బస్తీల సంక్షేమ సంఘం అధ్యక్షుడు మామిడి నర్సింగ్ రావు, డివిజన్ అధ్యక్షులు కాటూరి రమేష్, సోమాజిగూడ డివిజన్ అధ్యక్షుడు నారికేల్ల నరేష్, తదితరులు పాల్గొన్నారు.



(ఫైల్ ఫోటో)
దివంగత రాజేష్ ఖన్నా డిశ్చార్జి సందర్భంగా విరించి హాస్పిటల్ యాజమాన్యాన్ని సత్కరించిన లచ్చిరెడ్డి బృందం... తన సహచర ఉద్యోగు లకు ధన్యవాదాలు తెలుపుతున్న రాజేష్ ఖన్నా హృదయ విదారక దృశ్యం... అండగా నిలిచిన విరించి ఆసుపత్రి యాజమాన్యం... డిశ్చార్జ్ అయిన కొద్ది రోజుల్లోనే డిటి రాజేష్ కన్న మృతి చెందడం బాధాకరం...

# ఫిర్యాదులపై పోలీసు అధికారులు,తక్షణమే స్పందించాలి

**-సమస్యలు విన్న వెంటనే ఫోన్ ద్వారా అధికారులకు ఆదేశాలు జారీ**
**-వనపర్తి జిల్లా ఎస్పీ శ్రీ రావుల గరీధర్**



**వనపర్తి,జూన్ 30 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
ప్రతి సోమవారం వనపర్తి జిల్లా పోలీసు కార్యాలయములో నిర్వహించే ప్రజావాణిలో భాగంగా జిల్లాలో నీ వివిధ ప్రాంతాల నుండి 14 మంది పిర్యాదుదారులు వివిధ సమస్యలపై నేరుగా జిల్లా ఎస్పీశ్రీ రావుల గిరిధర్ కు ఫిర్యాదులు అందించారు. ప్రజలు ఫిర్యాదు చేసిన ప్రతి ఫిర్యాదుపై వనపర్తి ఎస్పీ స్పందించి స్వయంగా ఫిర్యాదును పరిశీలించి సంబంధిత పోలీస్టేషన్ అధికారులకు తక్షణమే సదరు ఫిర్యాదులపై చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని అదేశాలు జారీ చేశారు. ఫిర్యాదుదారులకు న్యాయం జరుగుతుందనే బరోసాను కలిగించే విధంగా జిల్లా ఎస్పీ చర్యలు తీసుకోవడంపై వచ్చిన ఫిర్యాదుదారులు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. సోమవారం ప్రజావాణిలో మొత్తం 14 ఫిర్యాదులలో 8 భూతగాదాల ఫిర్యాదులు, 4కుటుంబ తగదాల ఫిర్యాదులు,2,పరస్పర గొడవల కు సంబంధించిన ఫిర్యాదులు వున్నాయనీ తెలిపారు.

# విద్యార్థులకు ఉత్తమ పౌరులుగా మారే మార్గం చూపాలి

**-మంత్రి జూపల్లి**



**పాన్గల్, జూన్ 30 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
“విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పి, వారిని ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉంది,” అని రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు పేర్కొన్నారు. పాన్గల్ మండలం మల్లాయిపల్లిలో రూ.10 లక్షల ఖర్చుతో రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో మరమ్మతులు పూర్తి చేసిన పాఠశాల భవనాన్ని సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యారంగంపై మాట్లాడిన ఆయను ప్రజా సంఘాలు, యువజన సంఘాలు విద్యార్థుల ఎదుగుదలకు నడకసహచరులై ఉండాలని పిలుపునిచ్చారు. “విద్య, వైద్య ఖర్చులు రోజురోజుకూ పెరుగుతున్న సమయంలో, పిల్లలను కార్పొరేట్ బదులు ప్రభుత్వ బడుల్లో చేర్పించాలి. ఆరోగ్య పరిరక్షణ కోసం వ్యాయామం, యోగా, ధ్యానం అలవాటు చేసుకోవాలి,” అని సూచించారు.

# పాన్‌కు ఆధార్ తప్పనిసరి..

**జూలై 1 నుంచే అమల్లోకి**

**న్యూఢిల్లీ జూన్ 30 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కొత్తగా పాన్ కార్డు కోసం దరఖాస్తు చేసేవారు తప్పనిసరిగా తమ ఆధార్‌ను వెరిఫికేషన్ చేయించుకోవాలని కేంద్ర ప్రత్యక్ష పన్నుల మండలి (సీబీడీటీ) ప్రకటించింది. ఈ నిబంధన జూలై 1 నుంచి అమల్లోకి వస్తుందని తెలిపింది. ఇప్పటికే పాన్ కార్డు ఉన్నవారు డిసెంబరు 31లోగా ఆధార్ నంబర్‌తో అనుసంధానం చేయించుకోవాలి.ఈ నిబంధనలను పాటించకపోతే, ప్రస్తుత పాన్ కార్డు డీయాక్టివేట్ కావచ్చు. ఇప్పటి వరకు అమల్లో ఉన్న నిబంధనల ప్రకారం, డ్రైవింగ్ లైసెన్స్, జనన ధ్రువీకరణ పత్రం వంటి ప్రభుత్వం జారీ చేసిన ధ్రువపత్రాలను రుజువుగా చూపి పాన్ కార్డును పొందే అవకాశం ఉండేది.

# మహేశ్వరం దర్గాలో ఘనంగా ఉర్స్ షరీఫ్ ఉత్సవాలు



**మహేశ్వరం జూన్ 30 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
మహేశ్వరం నియోజకవర్గ కేంద్రంలోని పుణ్యక్షేత్రమైన హజ్రత్ సయ్యదిన హైదర్ అలీషా ఖాద్రి రహ్మత్‌ల్లా అలై దర్గాలో 2025 జూన్ 29 ఆదివారం రోజున ఉర్స్ షరీఫ్ ఉత్సవాలు భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించబడ్డాయి.ఈ ఉత్సవాలు దర్గా సేవకుడు షేక్ హాజీ బాబా ఆధ్వర్యంలో ఏర్పాటయ్యాయి.ఈ సందర్భంగా దర్గాకు గ్రామస్తులు,భక్తులు గ్రంథాలు,దట్టీలు, పుష్పాలు సమర్పించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మహేశ్వరం గ్రామానికి చెందిన ముస్లిం పెద్దలు మహమ్మద్ అబ్దుల్ సత్తార్,మహమ్మద్ మాజీత్ ఖాన్,మహమ్మద్ అశ్వక్ ఖాద్రి పాల్గొన్నారు.గ్రామ యువత నుంచి సయ్యద్ షాబాజ్ అలీ,మహమ్మద్ రిజ్వాన్,మహమ్మద్ సోహెల్,మహమ్మద్ అనాస్ ఖాద్రి,మహమ్మద్ అలీ ఖాద్రి తదితరులు పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేశారు.

# అమ్రాబాద్ అభయారణ్యంలో సఫారీ సేవలకు తాత్కాలిక విరామం

**అచ్చంపేట, జూన్ 30 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
అమ్రాబాద్ అభయారణ్యంలో వన్యప్రాణుల సంతానోత్పత్తికి అనుకూలంగా ఉండే వర్షాకాలం నేపథ్యంలో జూలై 1 నుంచి సెప్టెంబర్ 30 వరకు సఫారీ వాహన సేవలను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు డీఎఫ్ఓ రోహిత్ గోపిడి తెలిపారు. ఈ కాలంలో పెద్ద పులులు, చిరుతలు, జింకలు, ఎలుగుబండ్లు, నక్కలు వంటి వన్యప్రాణులు మనుషుల అలికిడికి, వాహన శబ్దాలకు అధికంగా స్పందించే అవకాశం ఉండటంతో ప్రతి సంవత్సరం మూడు నెలలపాటు సఫారీకి విరామం ఇవ్వడం సాధారణమేనన్నారు. భారతదేశంలో అతిపెద్ద అభయారణ్యంగా గుర్తింపు పొందిన అమ్రాబాద్ అభయారణ్యంలో ప్రస్తుతం 32కు పైగా పెద్ద పులులు, 180కి పైగా చిరుతలు ఉన్నాయని, వన్యప్రాణుల సంఖ్య గణనీయంగా పెరిగిందని చెప్పారు. జూలై 1 నుంచి అక్టోబర్ 30 వరకూ అభయారణ్యంలోకి పర్యాటకులకు అనుమతి లేదు. అనధికార ప్రవేశం జరిపితే వైల్డ్‌లైఫ్ చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అయితే శ్రీశైల ప్రధాన రహదారి మీద అనుమతితో వాహనాల రాకపోకల కోసం ఉదయం 6 నుంచి రాత్రి 9 వరకు మన్ననూరు, దోమలపెంట చెక్‌పోస్టులు తెరిచి ఉంటాయని తెలిపారు.

# నాగర్‌కర్నూల్ దేవాలయాలకు రూ.1.61 కోట్లు మంజూరు

**- ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి కృషి**



**నాగర్‌కర్నూల్, జూన్ 30 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
నాగర్‌కర్నూల్ నియోజకవర్గంలోని దేవాలయాల పునర్నిర్మాణానికి రూ.1.61 కోట్లను మంజూరు చేయించడంలో ఎమ్మెల్యే డా. కూచుకుళ్ల రాజేష్ రెడ్డి కీలకపాత్ర పోషించారు. దైవ సేవలో భాగంగా నియోజకవర్గంలోని పలు ఆలయాల అభివృద్ధికి సీజీఎఫ్ కింద నిధులు మంజూరయ్యాయని ఆయన వెల్లడించారు. ఇందుకోసం దేవాదాయ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖతో ప్రత్యక్షంగా చర్చించిన ఎమ్మెల్యే, మంత్రి స్పందనకు హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు.

# బీసీ హాస్టళ్ల సరుకుల సరఫరాలో పారదర్శకత అవసరం

**- అరవింద్ చారి**



**నాగర్‌కర్నూల్, జూన్ 30 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
బీసీ సంక్షేమ హాస్టళ్లకు నిత్యావసర సరుకుల సరఫరాలో టెండర్ విధానం అమలు చేయాలన్న డిమాండ్‌తో బీసీ పొలిటికల్ జేఏసీ జిల్లా అధ్యక్షుడు దన్నోజు అరవింద్ చారి జిల్లా బీసీ సంక్షేమ అధికారి ఖజానాజిమ్ అలీ అప్సర్‌ను సోమవారం కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూరగాయలు, గుడ్లు, పాలు, చికెన్, కిరాణా వంటి సరుకుల కొనుగోళ్లు పారదర్శకంగా జరిగేలా టెండర్ విధానం అమల్కైనట్లయితే ప్రభుత్వ ఖజానా పరిరక్షణతోపాటు నాణ్యతా ప్రమాణాలు మెరుగుపడతాయన్నారు. ఇందుకు సంబంధించిన వినతిపత్రాన్ని ఆయన అందించారు. విషయం పై స్పందించిన అధికారి, పైస్థాయి అధికారులకు నివేదికగా పంపి ప్రభుత్వ దృష్టికి తీసుకెళతానని హామీ ఇచ్చినట్లు అరవింద్ చారి తెలిపారు.

## విద్యార్థులకు బహుమతులను అందజేసిన కడ్తాల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గంగాధర్





**కడ్తాల్, జూన్ 30(నీలగిరి ఎక్స్‌ప్రెస్):** అంతర్జాతీయ మాదకద్రవ్యాల, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని, మాదకద్రవ్యాల వ్యతిరేక అవగాహన వారోత్సవ ప్రచారంలో భాగంగా గత వారం కడ్తాల పోలీస్ స్టేషన్ ఆవరణలో నిర్వహించిన వ్యాసరచన పోటీలలో గెలుపొందిన విజేతలకు కడ్తాల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గంగాధర్ ప్రశంస పత్రాలు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు వరప్రసాద్, చంద్రశేఖర్ ,ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు జంగయ్య, అరుణ ,పోలీస్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆపదలో ఆదుకున్న ఆత్మ బంధువులు..

-అయినా నింగికెగిసిన డీటీ రాజేష్ కన్న ...
-అంతిమయాత్రకు తరలి వచ్చిన రెవెన్యూ బలగం....
-పాడే మోసిన ఉద్యోగుల జేఏసీ ఛైర్మన్ వి.లచ్చిరెడ్డి, ఉద్యోగ సంఘాల నేతలు...



**హైదరాబాద్, జూన్ 30(నీలగిరి ఎక్స్ ప్రెస్):** ఇంటికి పెద్ద దిక్కు అనారోగ్యంతో ఆస్పత్రి పాలయ్యాడు. అప్పు సప్పు చేసినా ఆస్పత్రి బిల్లులు చెల్లించలేని దుస్థితి. చివరకు మంగళ సూత్రాలనైనా అమ్మి ఆస్పత్రి బిల్లులు చెల్లించాలనుకుంది ఆ ఇంటి ఆవిడ. దిక్కుతోచని స్థితిలో కష్టాల కడలిలో ఉన్న ఆ కుటుంబానికి డిప్యూటీ కలెక్టర్స్ అసోసియేషన్ లచ్చిరెడ్డి, ఆధ్వర్యంలో తహసిల్దార్ అసోసియేషన్, టీజీ ఆర్ ఎస్ఏ అసోసియేషన్ లు అండగా నిలబడ్డాయి. అయినా ఫలితం లేకుండా పోయింది. డీటీ అన్నెబోయిన రాజేష్ కన్న ఈ లోకాన్ని విడిచి వెళ్ళాడు. వివరాల లోకి వెళ్తే వరంగల్ జిల్లా, నల్లబెల్లి డిప్యూటీ తహశీల్దార్ రాజేష్‌ఖన్నా కుటుంబ ధీన పరిస్థితి గురించే మనం మాట్లాడేది. తీవ్ర అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరి లక్షల రూపాయలు బిల్లులు చెల్లించి మిగతా బకాయినీ, చెల్లించలేని దీన పరిస్థితిని తెలుసుకున్న డిప్యూటీ కలెక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వి.లచ్చిరెడ్డి, సహచర రెవెన్యూ అసోసియేషన్ లతో కలిసి, రాజేష్ ఖన్నా చికిత్స పొందుతున్న హాస్పిటల్ కి వెళ్లి, సదరు యాజమాన్యంతో చర్చించి, విరించి యాజమాన్యాన్ని ఒప్పించి బకాయి పద్ద ఏడు లక్షల రూపాయలను మాఫీ చేయించి డిశ్చార్జ్ చేయించిన విషయం మనకు తెలిసిందే. డిశ్చార్జి అయిన రాజేష్ కన్నా ను ఇంటి వరకు క్షేమంగా చేసే బాధ్యతను ఉద్యోగుల జేఏసీ ఛైర్మన్, డి బాధ్యతను తీసుకున్నప్పటికీ, ఆ కుటుంబానికి కొండంత అండగా నిలిచినప్పటికీ రాజేష్ కన్న ఆకస్మిక మృతి వారిని కదిలించి వేసింది. రాజేష్ ఖన్నా మృతి వార్త తెలియగానే ఉద్యోగుల జేఏసీ నేతలు రెవెన్యూ సంఘాలు హుటా హుటిన రాజేష్ ఖన్నా నివాసానికి వచ్చి ఘనంగా నివాళులర్పించారు. అంతిమక్రియలు పూర్తయ్యే వరకు పూర్తి బాధ్యతను తీసుకున్నారు. కుటుంబ సభ్యులు శ్రీమతి రమాదేవి, వారి ఇద్దరి కూతుళ్ళను పరామర్శించి ధైర్యం చెప్పారు. రాజేష్ ఖన్నా అంతిమయాత్రలో లచ్చిరెడ్డి, రమేష్ పాక, రాజు తదితర ఉద్యోగ సంఘాల నేతలు స్వయంగా పాడేమోసి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా వి.లచ్చిరెడ్డి మాట్లాడుతూ నీతికి నిజాయితీకి మారుపేరైన రాజేష్ ఖన్నా మృతి మమ్ములను కదిలించి వేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాజేష్ కన్నా కుటుంబానికి తాము అండగా నిలబడతామని, కుటుంబాన్ని ఆదుకుంటామని, వారి కుటుంబ యోగక్షేమాల పూర్తి బాధ్యతలను రెవెన్యూ ఉద్యోగుల అసోసియేషన్లు చూసుకుంటాయని హామీ ఇచ్చారు. ప్రభుత్వం తరపున వారి కుటుంబానికి రావాల్సిన బెనిఫిట్స్ అన్నింటిని ఇప్పిస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు.

## శ్రీ ఆదివరాహ స్వామి డైరెక్టర్ పదవికి లక్ష్మయ్య అభ్యర్థన



**కమాన్‌పూర్, జూన్ 30 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** మంథని నియోజకవర్గంలోని జూలపల్లి గ్రామానికి చెందిన బొల్లెపల్లి లక్ష్మయ్య గౌడ్ తన సేవలకు గుర్తింపు కల్పిస్తూ, శ్రీ ఆదివరాహ స్వామి దేవస్థానం డైరెక్టర్ పదవిని అందించాలని మంత్రి శ్రీధర్ బాబుకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "తాను దివంగత శ్రీపాదరావు హయాంనుంచి కాంగ్రెస్ పార్టీకి విధేయుడిగా ఉన్నాను. రెండు దశాబ్దాల పాటు జూలపల్లి గ్రామ కాంగ్రెస్ అధ్యక్షునిగా, అలాగే వార్డు సభ్యుడిగా, మండల కో-కన్వీనర్‌గా సేవలందించాను," అని వివరించారు. పార్టీ పట్ల నిబద్ధతను గుర్తించి ఆధ్యాత్మిక సేవా అవకాశాన్ని కల్పించాలంటూ ఆయన కోరారు.

## అవార్డుల వర్షం కురిపించిన కమాన్‌పూర్ లయన్స్ క్లబ్




**మంథని, జూన్ 30 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** కమాన్‌పూర్ లయన్స్ క్లబ్‌కు 2024 -25 లయనిస్టిక్ సంవత్సరానికి మూడు విభాగాల్లో అవార్డుల పంట దక్కింది. అధ్నుడు సాన రామకృష్ణారెడ్డి 'ఉత్తమ అధ్యక్షుడు', 'ఉత్తమ నేత్ర సేవా కార్యక్రమం', 'ప్రజలకు విశిష్ట సేవలందించిన నాయకుడు' కేటగిరీల్లో పురస్కారాలు పొందారు. ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి శంకర్ కూడ గౌరవితులయ్యారు. మంచిర్యాలలో ఆదివారం జరిగిన లయన్స్ ఇంటర్నేషనల్ కార్యక్రమంలో గవర్నర్ నడిపల్లి వెంకటేశ్వరరావు చేతులమీదుగా అవార్డులు అందించారు. ఈ సందర్భంగా కోలేటి మారుతి, ఇనగంటి భాస్కరరావు, డా. పి విజయ్ కుమార్, బోనాల వెంకటస్వామి, మచ్చ గిరి రాము, బండ సాయిశంకర్, జబ్బార్ ఖాన్ తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

## ఆఫ్ఘన్ సరిహద్దును మూసివేసిన పాకిస్తాన్

**పెషావర్ జూన్ 30 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** భద్రతా కారణాల దృష్ట్యా పాకిస్తాన్ ఆఫ్ఘనిస్తాన్‌తో తన ప్రధాన సరిహద్దును తాత్కాలికంగా మూసివేసింది. శనివారం ఖైబర్ పఖ్తుంఖ్వా ప్రావిన్స్‌లోని ఉత్తర వజీరిస్తాన్ జిల్లాలో జరిగిన ఆత్మాహుతి దాడి, సరిహద్దు ప్రాంతంలో ఘర్షణల కారణంగా గులాం ఖాన్ సరిహద్దును మూసివేసింది. శనివారం జరిగిన ఆత్మాహుతి దాడిలో 13 మంది భద్రతా సిబ్బంది మరణించగా, మరో ముగ్గురు గాయపడ్డారు. పాకిస్తాన్ వాహనాలను ప్రత్యామ్నాయ మార్గాలను ఉపయోగించమని మాత్రమే సూచించిందని ఆఫ్ఘన్ ప్రభుత్వ తాత్కాలిక సరిహద్దు దళ ప్రతినిధి అబ్దుల్లా ఫరూఖీ తెలిపారు.

## ఘనంగా పోచమ్మ ఆలయం మొదటి వార్షికోత్సవ పూజలు

-చేవెళ్ల సహకార సంఘం చైర్మన్ దేవర సమత వెంకట్ రెడ్డి



**చేవెళ్ల జూన్ 30 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మున్సిపల్ పట్టణ కేంద్రంలోని చంద్రారెడ్డి నగర్ కాలనీలో పోచమ్మ ఆలయం మొదటి వార్షికోత్సవం కార్యక్రమం సోమవారం చేవెళ్ల సహకార సంఘం చైర్మన్ దేవర సమతా వెంకట్ రెడ్డి కుటుంబ సభ్యులు, కాలనీవాసులు ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవాలకు తెలంగాణ రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సభ్యులు చింపుల సత్యనారాయణ రెడ్డి ,చేవెళ్ల మాజీ జెడ్పిటిసి మర్పల్లి మాలతి కృష్ణారెడ్డి ,చేవెళ్ల మాజీ సర్పంచ్ బండారు శైలజ ఆగిరెడ్డి మున్సిపల్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, చేవెళ్ల మాజీ ఎంపీటీసీ గుండాల రాములు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు మోహన్ రెడ్డి, భీమయ్య, నర్సింలు, పిఏసిఎస్ వైస్ చైర్మన్ మల్లేష్, చేవెళ్ల మాజీ ఉప సర్పంచ్ లు గంగి యాదయ్య, శ్రీనివాస్ యాదవ్,నాయకులు గుడుపల్లి పెంటారెడ్డి, దామోదర్ రెడ్డి, అంజిరెడ్డి, శేఖర్ రెడ్డి, ప్రవీణ్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## "ఇందిరమ్మ ఇల్లు ప్రతి గడపకూ ఆశ్రయం"

-800 మంది లబ్ధిదారులకు ఇళ్ల మంజూరు పత్రాల పంపిణీ చేసిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి



**వరంగల్ పశ్చిమ, జూన్ 30 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** ఆర్థిక సంక్షోభం తురిపి, సంక్షేమానికి నిలకడను చాటుతూ ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు 800 మందికి పంపిణీ చేసినట్లు ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తెలిపారు. సోమవారం హనుమకొండ అంబేద్కర్ భవన్‌లో జరిగిన ఈ కార్యక్రమానికి మేయర్ గుండు సుధారాణి, కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ు "ఇందిరమ్మ రాజ్యంలో మహిళలకు గౌరవం, పేదలకు గృహాశయం కలిగించడమే ధ్యేయం. ఆర్థిక అస్థిరత నేపథ్యంలోనూ ప్రభుత్వం సంక్షేమ పథకాలపై తడబడడం లేదు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గానికి 3,500 ఇళ్ల కోటాలో ఇప్పటివరకు 2,000 మంది లబ్ధిదారులు ఎంపిక చేశారు" అన్నారు. మిగిలిన అర్హులు తమ వివరాలతో సంబంధిత ప్రజాప్రతినిధులను లేదా అధికారులను సంప్రదించాలని సూచించారు. లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేస్తూ, ఇల్లు తమ జీవితం మారుస్తుందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, అధికారులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులు నిలిచిపోయాయన్న ఎమ్మెల్యే గంగుల కమలాకర్



**కరీంనగర్, జూన్ 30 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** నగరపాలక సంస్థ పరిధిలో పెండింగ్‌లో ఉన్న 65 అభివృద్ధి పనులను తక్షణమే పూర్తి చేయాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్ డిమాండ్ చేశారు. సోమవారం కమిషనర్ ప్రఫుల్ దేశాయ్‌కి మాజీ కార్పొరేటర్లతో కలిసి వినతిపత్రం అందజేశారు. తాగునీరు అందకపోవడం, వీధిదీపాలు పని చేయకపోవడం ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాయని విమర్శించారు. బీఆర్ఎస్ హయాంలో నగరాన్ని అభివృద్ధి పథంలో నడిపామన్నారు. ప్రస్తుతం అభివృద్ధి పనులు ఆగిపోయినందున త్వరలోనే ఉద్యమానికి సిద్ధమవుతామని హెచ్చరించారు.

## జగన్నాథ రథయాత్రకు గంగుల కమలాకర్‌కు ఆహ్వానం



**కరీంనగర్, జూన్ 30 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** జూలై 5న కరీంనగర్ పట్టణంలో జరగనున్న జగన్నాథ రథయాత్రకు ఎమ్మెల్యే గంగుల కమలాకర్‌ను సోమవారం ఇస్కాన్ ఆలయ కమిటీ ప్రతినిధులు కలసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన క్యాంపు కార్యాలయానికి వెళ్లి యాత్ర విశిష్టతను వివరించారు. కమలాకర్ అందరికి ఉత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ, భాగస్వామ్యం గురించి సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.

## వాసవి శాతవాహన క్లబ్ నుంచి పచ్చదనం ప్రచారం



**కరీంనగర్, జూన్ 30 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** "జై వాసవి జై జై వాసవి" నినాదాలతో శాతవాహన క్లబ్ అధ్యక్షుడు ఎలగందన మునిందర్ ఆధ్వర్యంలో చెట్లు నాటే కార్యక్రమం సోమవారం నిర్వహించబడింది. పర్యావరణ పరిరక్షణకు భాగంగా 25 మందికి మొక్కలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జోనల్ చైర్మన్ ఊకల లక్ష్మీనారాయణ, చిదురు సురేష్, సముద్రాల అంజని ప్రసాద్, ఆర్థిక కార్యదర్శి తొడుపునూరు విశ్వనాథం, బండ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# ఖర్గే సభ విజయవంతం చేయాలి

పిలుపునిచ్చిన ఎమ్మెల్యే నాయిని



హనుమకొండ, జూన్ 30 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
జూలై 4న నిర్వహించనున్న ఖర్గే బహిరంగ సభను విజయవంతం చేయాలంటూ హనుమకొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం కాంగ్రెస్ భవన్‌లో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కే ఆర్ నాగారాజు, జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, టీపీసీసీ ఉపాధ్యక్షుడు చిట్ల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శులు దుద్దిళ్ల శ్రీనుబాబు, పల్లె శ్రీనివాస్ గౌడ్, మోత్కూరి ధర్మారావు తదితరులు పాల్గొన్నారు. గ్రామ స్థాయిలో కార్యకర్తలతో నేరుగా సంప్రదింపులు కోసం ఈ సభను నిర్వహిస్తున్నామన్నారు. ప్రతి నియోజకవర్గం నుంచి టీపీసీసీ నిర్దేశించిన సంఖ్యలో క్షేత్ర స్థాయి కార్యకర్తలను తరలించేందుకు ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. కేంద్ర ప్రభుత్వం తీరుపై మండిపడుతూ ు "రాష్ట్రం నుంచి వసూలయ్యే పన్నులపై మా వాటాను కేంద్రం కేటాయించడం లేదు. బీజేపీ పాలిత రాష్ట్రాలకే అధిక నిధులు మంజూరు చేస్తోంది. రెండో దశ మెట్రో, ఆర్‌ఆర్‌ఆర్ ప్రాజెక్టులు, మూసి ప్రక్షాళనకు కేంద్రం నిధులు విడుదల చేయాలి," అని డిమాండ్ చేశారు. పార్టీ నియమించిన పార్లమెంట్ ఇంచార్జ్‌లకు సన్మానంతో స్వాగతం తెలిపారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎంపీ వద్దిరాజు, ప్రభుత్వ మాజీ చీఫ్ విప్ దాస్యంలకు సత్కారం...






హైదరాబాద్, జూన్ 30(నీలగిరి ఎక్స్ ప్రెస్):
బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రను హన్మకొండ జిల్లా కడిపికొండ ముదిరాజ్ సంఘం నాయకులు శాలువాతో సత్కరించారు.ప్రభుత్వ మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ ఆధ్వర్యాన కడిపికొండకు చెందిన ముదిరాజ్ ప్రముఖులు సుధాకర్, వెంకటేశ్వర్లు, వేణుగోపాల్, కుమారస్వామి, సురేందర్, శ్రీనివాస్, నవీన్ కుమార్ తదితరులు ఎంపీ రవిచంద్రను మర్యాదపూర్వకంగా కలిసి కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి సాయమందించాలని కోరుతూ వినతిపత్రమిచ్చారు. ఈ సందర్భంగా వారు ఎంపీ వద్దిరాజును శాలువాతో సత్కరించారు, ఆ తర్వాత వినయ్ భాస్కర్ ను ఎంపీ రవిచంద్ర శాలువా కప్పి సన్మానించారు.

# అండమాన్ సముద్రంలో వరుస భూకంపాలు..

-గంటల వ్యవధిలోనే మూడుసార్లు కంపించిన భూమి



అండమాన్-జూన్ 30 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
అండమాన్ సముద్రం లో వరుస భూకంపాలు సంభవించాయి. నిన్న ఉదయం నుంచి ఏకంగా మూడు సార్లు భూ ప్రకంపనలు నమోదయ్యాయి. రిక్టరు స్కేలుపై భూకంపం తీవ్రత 4 కంటే ఎక్కువగానే ఉన్నట్లు నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీ వెల్లడించింది. భూమికి 10 కిలోమీటర్ల లోతులో భూకంపం కేంద్రాన్ని గుర్తించినట్లు పేర్కొంది.తొలుత సోమవారం ఉదయం 10:09 గంటల సమయంలో భూమి కంపించింది. భూకంపం తీవ్రత 4.7గా నమోదైంది. ఆ తర్వాత గంటన్నరకే అంటే ఉదయం 11:22కు మరోసారి భూమి కంపించింది. అప్పుడు భూకంపం తీవ్రత 4.6గా నమోదైంది. ఆ తర్వాత మధ్యాహ్నం 12:06కి మరోసారి భూ ప్రకంపనలు చోటు చేసుకున్నాయి. 4.7తీవ్రతతో కంపించినట్లు ఎన్‌సీఎస్ వెల్లడించింది. వరుస ప్రకంపనలతో సముద్రంలో అల్లకల్లోలం నెలకొంది. కెరటాలు ఒక్కసారిగా ఉవ్వెత్తున ఎగసిపడ్డాయి. తీర ప్రాంతాల్లో కూడా ప్రకంపనలు చోటు చేసుకున్నట్లు తెలిసింది. ప్రాణ, ఆస్తి నష్టానికి సంబంధించి ఇప్పటి వరకూ ఎలాంటి సమాచారం లేదు. ఈ నెల 25న కూడా అండమాన్ సముద్రంలో భూకంపం సంభవించిన విషయం తెలిసిందే. రిక్టరు స్కేలు పై భూకంపం తీవ్రత 4.2గా నమోదైంది.

# జలపాతంపైన నీటిలో జారిపడిన మహిళలు..

తర్వాత ఏం జరిగిందంటే?



పాట్నా జూన్ 30 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
జలపాతంపైన ఉన్న రాళ్లపై ఆరుగురు మహిళలు ఉన్నారు. ఇంతలో ఒక్కసారిగా ఎగువ నుంచి నీటి ఉధృతి పెరిగింది. దీంతో ఆ మహిళలు అక్కడ నుంచి బయటకు వచ్చేందుకు ప్రయత్నించారు. ముగ్గురు జారి నీటిలో పడ్డారు. జలపాతం వైపు కొట్టుకుపోతున్న వారిని అక్కడున్న వారు కాపాడారు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. బీహార్‌లోని గయా జిల్లాలో ఈ సంఘటన జరిగింది. లంగురియా జలపాతం అందాలు ఆస్వాదించేందుకు ఆదివారం కొంత మంది సందర్శకులు అక్కడకు వచ్చారు.కాగా, జలపాతంపైన ఉన్న రాళ్లపైకి ఆరుగురు మహిళలు చేరుకున్నారు. అక్కడి ప్రకృతి అందాలను ఆస్వాదిస్తున్నారు. ఇంతలో ఉన్నట్టుండి కొండ ఎగువ నుంచి నీటి ఉధృతి పెరిగింది. గమనించిన ఒక మహిళ వెంటనే బండరాయిని దాటి గట్టుకు చేరుకున్నది. మరో ముగ్గురు మహిళలు కూడా ఆమె మాదిరిగానే బయటకు వచ్చేందుకు ప్రయత్నించారు. అయితే రాళ్లు దాటే క్రమంలో పట్టుతప్పి నీటిలో పడ్డారు. మరోవైపు ముగ్గురు మహిళలు నీటి ప్రవాహంలో కొట్టుకుపోతుండగా అక్కడున్న వారు వెంటనే స్పందించి వారిని కాపాడారు. ఐదో మహిళను అవతల గట్టు నుంచి రక్షించారు. జలపాతంపైన నీటి ప్రవాహంలో చిక్కుకున్న ఆరో మహిళను కూడా కొంతసేపటి తర్వాత స్థానికులు కాపాడారు.కాగా, జలపాతం అంచువైపు కొట్టుకుపోతున్న ఆ మహిళలను స్థానికులు తక్షణం రక్షించడంతో అదృష్టవశాత్తు వారు ప్రాణాలతో బయటపడ్డారు. లంగురియా జలపాతం వద్ద ఇంత భారీ నీటి ప్రవాహాన్ని చూడటం ఇదే మొదటిసారి అని స్థానికులు తెలిపారు. మహిళలను కాపాడిన వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.

# జాలే నరసింహారెడ్డికే నల్లగొండ డీసీసీ బాధ్యత ఇవ్వాలి

కాంగ్రెస్ కార్యకర్తల ఆకాంక్ష



నల్లగొండ, జూన్ 30 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
నల్లగొండ డీసీసీ పదవికి జాలే నరసింహారెడ్డియే ఉత్తమ అభ్యర్థి అంటూ దేవరకొండ నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పక్క నియోజకవర్గాల నుంచి కూడా మద్దతు వెల్లువెత్తుతోంది. కుల, మత బేధమేమీ లేకుండా ఆయనను అభిమానించే ప్రజలు, పార్టీలో ఆయన సేవలపై ప్రశంసలు కురిపిస్తున్నారు. పార్టీ అధికారంలో లేని కాలంలో కూడా దాదాపు 20 ఏళ్లుగా కాంగ్రెస్‌కి అంకితంగా పని చేస్తూ, స్థానికంగా సర్పంచ్, ఎంపీటీసీ, ఎంపీపీ, పిఎసిఎస్ చైర్మన్ స్థాయిలలో పార్టీ విజయాన్ని తమ కుటుంబంతో కలిసి సాధించడంలో ప్రముఖ పాత్ర పోషించారు. దేవరకొండ ఎమ్మెల్యే టికెట్ బాలు నాయక్‌కు రావడానికి, ఆయన గెలుపు సాధించడంలో నరసింహారెడ్డిగారి త్యాగం, నిబద్ధత వుంది. ఎన్నికల వేళ ఎదురైన చిక్కుల మధ్య నిబ్బరం వీడకుండా నిలబడ్డ ఈ కుటుంబాన్ని స్థానికులు "జాలే బ్రదర్స్" అనే అభిమాన బిరుదుతో గౌరవిస్తున్నారు. పేద ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే నాయకుడిగా, అధికారం లేకున్నా సేవలో ముందుండే వ్యక్తిగా ప్రజల్లో అభిమానం సొంతం చేసుకున్నారు. ఆయనకి మాజీ హోంమంత్రి జానారెడ్డి, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, వెంకట్ రెడ్డి వంటి నేతల మద్దతు కూడా ఉన్నట్టుగా నాయకులు చెబుతున్నారు. "డీసీసీ పదవిలోకి నరసింహారెడ్డి వస్తే జిల్లాలో కాంగ్రెస్ పార్టీ మరింత బలపడుతుంది. ఆయన కలుపుగొలిపే నైపుణ్యం, సేవా దృక్పథం పార్టీకి ఆస్తిగా మారుతాయి," అంటూ కార్యకర్తలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# బంగ్లాదేశ్‌లో హిందూ మహిళపై అత్యాచారం..

- స్థానిక రాజకీయ నేత అరెస్ట్



ఢాకా -జూన్ 30 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
బంగ్లాదేశ్ లో దారుణ ఘటన వెలుగు చూసింది. 21 ఏళ్ల హిందూ మహిళ పై స్థానిక రాజకీయ నేత ఒకరు అఘాయిత్యానికి పాల్పడ్డాడు. ఈ ఘటన దేశవ్యాప్తంగా తీవ్ర దుమారం రేపుతోంది. ఈ ఘటనకు వ్యతిరేకంగా ఢాకా విశ్వవిద్యాలయరొ విద్యార్థులు పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టారు. వీధుల్లోకి వచ్చి నిరసన వ్యక్తం చేశారు. నిందితులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనలో ప్రధాన నిందితుడితోపాటు మరో ఐదుగురిని పోలీసులు అరెస్ట్ చేశారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఈ ఘటన జూన్ 26న చోటు చేసుకుంది. ఖలీదా జియా నేతృత్వంలోని బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ (బిఎన్‌పి) సభ్యుడు 38 ఏళ్ల ఫిరోజ్ అలీ రాత్రి 10 గంటల ప్రాంతంలో ఒంటరిగా ఉన్న మహిళ ఇంటికి వెళ్లి తలుపుకొట్టాడు. ఆమె తలుపు తీసేందుకు నిరాకరించడంతో తోసుకుని వెళ్లి ఆమెపై అఘాయిత్యానికి పాల్పడ్డాడు. బాధితురాలి కేకలు విన్న స్థానికులు వెంటనే అక్కడికి చేరుకున్నారు. నిందితుడిని పట్టుకుని చితకబాదారు. అయితే, వారి నుంచి అలీ తప్పించుకుని పారిపోయాడు. ఈ ఘటనపై బాధితురాలు జూన్ 27న పోలీసులకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకున్న మురాద్‌నగర్ పోలీసులు.. ఉదయం 5 గంటలకు ఢాకాలోని సయదాబాద్ ప్రాంతంలో ఫిరోజ్ అలీని అరెస్టు చేశారు. అతడితోపాటు మరో ఐదుగురిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. ఈ అమానుష ఘటనపై దేశవ్యాప్తంగా ఆగ్రహం వ్యక్తమవుతోంది. నిందితులను కఠినంగా శిక్షించాలంటూ ఢాకా యూనివర్సిటీ విద్యార్థులు వీధుల్లోకి వచ్చి భారీ నిరసన ప్రదర్శనలు నిర్వహించారు. 'డైరెక్ట్ యాక్షన్' తీసుకోవాలంటూ నినాదాలతో హోరెత్తించారు. మరోవైపు, బంగ్లాదేశ్‌లో షేక్ హసీనా ప్రభుత్వం అధికారం కోల్పోయినప్పటి నుంచి హిందూ మైనారిటీలపై దాడులు పెరిగాయని స్థానికంగా ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి.

# మస్క్ అద్భుతమైన వ్యక్తి.. ఆ విషయంలోనే మా మధ్య విభేదాలు

డొనాల్డ్ ట్రంప్



న్యూఢిల్లీ జూన్ 30 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ మధ్య విభేదాలు నెలకొన్న విషయం తెలిసిందే. అయితే, మస్క్‌తో విభేదాలపై ట్రంప్ తాజాగా స్పందించారు. బిగ్ బ్యూటిఫుల్ బిల్లు విషయంలోనే ఇద్దరి మధ్య విభేదాలు వచ్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మస్క్‌పై అధ్యక్షుడు ప్రశంసలు కురిపించారు.ఫాక్స్ న్యూస్‌కి ఇచ్చిన ఇంటర్వ్యూలో ట్రంప్ మాట్లాడుతూ.. మస్క్‌పై ప్రశంసలు కురిపించారు. 'మస్క్ అద్భుతమైన వ్యక్తి. తెలివైనవారు. ప్రభుత్వానికి సంబంధించిన వివిధ విషయాల్లో ఆయన చాలా బాగా పనిచేశారు' అంటూ ప్రశంసించారు. ఎలక్ట్రిక్ వాహన పన్ను క్రెడిట్ రద్దు నిర్ణయంపై మస్క్ కలత చెందారని అధ్యక్షుడు తెలిపారు. అది అతడికి కఠిన నిర్ణయమే అయినప్పటికీ.. ప్రతి ఒక్కరూ ఎలక్ట్రిక్ కారును కొనాలని తాను కోరుకోనని ట్రంప్ వ్యాఖ్యానించారు. కాగా, ఇటీవలే ట్రంప్ యంత్రాంగం తెచ్చిన 'బిగ్ బ్యూటీఫుల్ బిల్లు'ను మస్క్ వ్యతిరేకించడంతోనే ఇద్దరి మధ్య విభేదాలు తలెత్తాయి. ఈ బిల్లు విషయంలో ట్రంప్‌పై మస్క్ నేరుగానే విమర్శలు గుప్పించారు. ట్రంప్‌ను అభిశంసించి, ఆ స్థానంలో ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్‌ను అధ్యక్షుడిగా చేయాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా సెక్స్ కుంభకోణంలో నిందితుడైన జెఫ్రీ ఎప్‌స్టీన్‌తో ట్రంప్‌నకు సంబంధాలున్నాయని, ఎప్‌స్టీన్ ఫైల్స్‌లో ట్రంప్ పేరుందని, అందుకే దానిని ఆయన బయటపెట్టడం లేదంటూ సంచలన ఆరోపణలు చేశారు. బిగ్ బ్యూటిఫుల్ బిల్ వ్యవహారంలో మస్క్ తీరుతో తాను విసిగిపోయానంటూ ట్రంప్ వ్యాఖ్యానించిన విషయం తెలిసిందే. అంతేకాదు, 'మా బడ్జెట్‌లో నిధులను, బిలియన్ల కొద్దీ డాలర్లను ఆదా చేయాలంటే సులభమైన మార్గం ఎలాన్ మస్క్‌కు ఇచ్చిన ప్రభుత్వ సబ్సిడీలను, కాంట్రాక్టులను రద్దు చేయడమే' అంటూ ట్రంప్ తన ట్రూత్ సోషల్‌లో పేర్కొన్నారు. ట్రంప్ ప్రకటనతో టెస్లా షేర్లు 14.3 శాతం నష్టపోయి, 150 బిలియన్ డాలర్ల సంపద ఆవిరైంది. ఒకే రోజు ఇంత గరిష్ట స్థాయిలో నష్టపోవడం టెస్లా చరిత్రలో ఇదే ప్రథమం. ఇది జరిగిన కొద్ది సేపటికి ట్రంప్‌ను అధ్యక్ష పదవి నుంచి అభిశంసించాలంటూ మస్క్ ఎక్స్‌లో పోస్ట్ పెట్టారు.